KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 154 | ఆదివారం 04-05-2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-




## ప్రభుత్వంతో చర్చలకు సిద్ధమన్న తెలంగాణ ఆర్టీసీ జేఏసీ..

- మే 7 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన ఆర్టీసీ జేఏసీ
- మే డే సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగుల సమ్మెపై మాట్లాడిన సీఎం
- సమ్మె వెళ్లొద్దని కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- సమ్మెతో ఆర్టీసీ నష్టపోతుందన్న సీఎం రేవంత్
- సీఎం మాటలపై సానుకూలంగా స్పందించిన ఆర్టీసీ జేఏసీ

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఉద్యోగుల సమ్మెకు సంబంధించి తాజా పరిణామాలు సానుకూల దిశగా కొనసాగుతున్నాయి. మే 7వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన ఆర్టీసీ జేఏసీ, తాజా పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం తో చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. మే డే సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ మార్పుకు దారితీశాయి.

# ఉగ్రవాదులపై కఠిన చర్యలకు కట్టుబడి ఉన్నాం : ప్రధాని మోదీ



ఉగ్రవాదులపై కఠిన చర్యలకు కట్టుబడి ఉన్నాం : ప్రధాని మోదీ

పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉగ్రవాదంపై తమ ప్రభుత్వ ధృఢ నిశ్చయాన్ని పునరుద్ఘాటించారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర స్పందన వ్యక్తమవుతుండగా, ఉగ్రవాదానికి పాల్పడే వారిని సహించే విషయమై కేంద్ర ప్రభుత్వం శూన్య సహన విధానాన్ని అనుసరిస్తుందని మోదీ తెలిపారు.

శనివారం నాడు భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా మాన్యేల్ గొంకాల్వ్స్ లోరెన్సోతో ప్రధానమంత్రి మోదీ ఢిల్లీలో భేటీ అయ్యారు. అనంతరం జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో పహల్గాం ఘటనపై స్పందిస్తూ మోదీ మాట్లాడుతూ, "ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. దాన్ని ఎదుర్కొనడానికి భారత్ పూర్తిగా సిద్ధంగా ఉంది. ఉగ్రవాదులకు సహకరిస్తున్న శక్తులపైనా తగిన చర్యలు తప్పవు," అన్నారు.

ఈ సందర్భంగా పహల్గాం ఘటనను ఖండించిన అంగోలా దేశానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సీమాంతర ఉగ్రవాదాన్ని నియంత్రించడంలో భారత్ తీసుకుంటున్న చర్యలకు ఆ దేశం సంపూర్ణ మద్దతు తెలిపిందని ప్రధాని పేర్కొన్నారు.

పాకిస్థాన్ ఇంతవరకూ ఈ దాడిని ఖండించకపోవడంపై అనేక మంతవ్యాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ఉగ్రవాదంపై గట్టి చర్యలు తీసుకుంటామన్న మోదీ వ్యాఖ్యలు ఈ దిశగా కేంద్రం దృఢ సంకల్పంతో ఉన్నదనడానికి నిదర్శనంగా నిలిచాయి.




## మిమ్మల్ని వదిలేది లేదు.. బీఆర్ఎస్ నేతలకు సీతక్క వార్నింగ్

కేసీఆర్ ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో స్కీముల పేరుతో స్కామ్ లు చేశారని అలాంటివారిని వదిలేది లేదన్నారు. ఇవాళ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం బత్తులపల్లిలో సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీతక్క గొర్రెల పంపిణీ స్కీమ్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ స్కీమ్ కింద పేద ప్రజల వద్ద నుంచి డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూలు చేస్తామన్నారు. మా ప్రభుత్వ ఈ పథకాన్ని వినూత్నంగా అమలు చేస్తామని చెప్పారు. వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రబంచ దేశాల సుందరీమణులను రామప్ప టెంపుల్ కు ఆహ్వానిస్తున్నామని చెప్పారు.

# చిచ్చుబుడ్డి తుస్సుమంది


## - ప్రధాని మోదీపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు

- అమరావతికి నిధులేవి? హామీలేవి?
- విభజన చట్టం ప్రకారం పూర్తి బాధ్యత కేంద్రానిదే
- 2015లో మట్టి కొట్టిన మోదీ.. ఇప్పుడు సున్నం కొట్టి వెళ్ళారా?
- అబద్ధాలతో మోసం - చంద్రబాబుపై కూడా ఆగ్రహం
- ప్రజలు మోసపోకూడదు - కాంగ్రెస్ హెచ్చరిక




## ఆ విషయంలో ఎంపీల మౌనానికి అర్థం ఏంటి..

రాష్ట్రానికి మంజూరైన నరేగా పని దినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. 2024-25లో 12.22 కోట్ల పని దినాలను మంజూరు చేసింది. ఈ ఏడాది 6.5 కోట్ల పని దినాలకే పరిమితం చేసింది. రేవంత్ రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా సాధించిందేమీ లేదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలున్నా ప్రయోజనం లేదు. తెలంగాణకు జరిగే అన్యాయంపై స్పందించకపోవడం దుర్మార్గం. 4 నెలలుగా ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించడం లేదు.




## కేంద్ర కులగణన ప్రకటన.. తెలంగాణ సర్కార్ విజయమే.. డిప్యూటీ సీఎం భట్టి




తెలంగాణ ప్రభుత్వం ముందుచూపుతో చేపట్టిన కులగణన దేశానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. ఈ గణనను ప్రభుత్వ విధానాల రూపకల్పనలో భాగంగా పరిగణలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. కులగణన ఫలితాలను ప్రజల్లోకి చేర్చే బాధ్యత పార్టీ శ్రేణులదేనని సూచించారు

## 'ఆత్మాహుతికి బాంబు ఇవ్వండి.. పాకిస్థాన్ వెళ్తా': కర్ణాటక మంత్రి




పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడి తో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ ఘటనకు ప్రతీకారంగా దాయాదిని గట్టి దెబ్బకొట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా కర్ణాటక మంత్రి బీజడ్ జమీర్ అహ్మద్‌ఖాన్ చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఆత్మాహుతికి బాంబు ఇస్తే పాక్‌పై పోరాటానికి తాను సిద్ధమేనని ఆయన వ్యాఖ్యానించారు.

## పత్తి కొనుగోళ్లలో భారీ కుంభకోణం.. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి




రాష్ట్రంలో పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మార్కెట్లలో వందలాది మంది బ్రోకర్లతో దందా కొనసాగుతున్నదని ఆరోపించారు. కుట్రపూరితంగా కాంగ్రెస్ నేతలు పత్తి రైతులను ముంచుతున్నారని విమర్శించారు. పత్తిని సేకరించకపోవడంతో దళారులకు అమ్ముకునేలా కుట్ర చేశారని వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు పత్తి రైతులను కూడా వదిలిపెట్టలేదన్నారు. రూ.7500 మద్దతు ధర ఉన్న పత్తిని దళారులు రూ.5 వేలకే కొని రైతులను నిండా ముంచారని చెప్పారు.

## దోపిడీ కోసమే అమరావతి నిర్మాణం


### మాజీ మంత్రి అంబటి సంచలన ఆరోపణలు




దోపిడీ చేయాలనే ఆలోచన తప్ప అమరావతిని నిర్మించాలన్న ఆలోచన కూటమి వాళ్లకు లేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అమరావతి నిర్మాణం పున:ప్రారంభంపై ఆయన స్పందించారు. అప్పు తెచ్చేది అమరావతి నిర్మాణం కోసం కాదని, కూటమి నేతలు దోచుకోవడానికి అప్పు తెస్తున్నారని అంబటి ఆరోపించారు.

### నేటి మాట

నువ్వు గొప్పవాడివి కాకపోయినా.. నువ్వు చేసే పని గొప్పదయితే ఆ పని నిన్ను ప్రపంచంలో గొప్పవాడనిగా నిలబెడుతుంది.



- శ్రీ శ్రీ

## నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి.




ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవినీతి జరిగినా సహించబోమని, నిజమైన అర్హులకు మాత్రమే ఇళ్లు కేటాయించనున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శిక్షణను పూర్తి చేసిన 390 మంది యువ అసిస్టెంట్ ఇంజినీర్లకు సర్టిఫికెట్లు అందజేసిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ ఇంజినీర్ల పాత్ర ఇందిరమ్మ పథకం విజయానికి కీలకమని పేర్కొన్నారు.

## మరింత కఠినంగా డ్రైవింగ్ లైసెన్స్ ప్రాసెస్

తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్ ప్రాసెస్ మరింత కఠినతరం కానుంది. డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షా విధానాన్ని సమూలంగా మార్చేందుకు రాష్ట్ర రవాణాశాఖ సిద్ధమవుతోంది. ప్రస్తుతం కేవలం ఖాళీ మైదానంలో వాహనం నడిపించి లైసెన్స్ పొందుతున్న విధానానికి తెరపడనుంది. కొత్త విధానంలో డ్రైవింగ్ నైపుణ్యాన్ని కేవలం ట్రాక్‌పైనే కాకుండా అత్యాధునిక సిమ్యులేటర్ పరికరంతో శాస్త్రీయంగా పరీక్షించనున్నారు. ఈ ప్రతిపాదనలకు రవాణాశాఖ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది.







## పాక్ పై భారత్ బ్యాన్.. ఇక అన్ని దిగుమతులు బంద్..

పాకిస్తాన్ అండతో రెచ్చిపోతున్న ఉగ్రవాదులు కొన్ని రోజుల కిందట ఇండియన్ స్విడ్జర్‌లాండ్ గా పేరొందిన టూరిస్ట్ స్పాట్ పెహల్గావ్ లో చేపట్టిన దాడి అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్న సంగతి తెలిసిందే. అయితే ఈసారి మోదీ సర్కార్ దీనిని చాలా సీరియస్ గా తీసుకుంది. తూతూమంత్రగా ఆంక్షలు చర్యలు వంటివి కాకుండా అవసరమైతే యుద్ధానికైనా సిద్ధం అన్నట్లుగా రెండు దేశాల మధ్య పరిస్థితులు మారిపోయాయి.

## పత్తి కొనుగోళ్లలో భారీ కుంభకోణం.. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణలు

రాష్ట్రంలో పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మార్కెట్లలో వందలాది మంది బ్రోకర్లతో దందా కొనసాగుతున్నదని ఆరోపించారు. కుట్రపూరితంగా కాంగ్రెస్ నేతలు పత్తి రైతులను ముంచుతున్నారని విమర్శించారు. పత్తిని సేకరించకపోవడంతో దళారులకు అమ్ముకునేలా కుట్ర చేశారని వెల్లడించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు పత్తి రైతులను కూడా వదిలిపెట్టలేదన్నారు. రూ.7500 మద్దతు ధర ఉన్న పత్తిని దళారులు రూ.5 వేలకే కొని రైతులను నిండా ముంచారని చెప్పారు.

పత్తి సేకరణలో రూ.3 వేల కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పత్తి కొనుగోళ్లపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో అక్టోబర్‌లోనే పత్తిని సేకరించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో పత్తి కాంటాలను ఏర్పాటు చేయలేదని విమర్శించారు. పత్తి కుంభకోణంలో కాంగ్రెస్ పెద్దల హస్తం ఉందని చెప్పారు. హైకోర్టులో పిల్ వేస్తే ప్రభుత్వం ఇప్పటికీ కౌంటర్ దాఖలు చేయడంలేదని వెల్లడించారు. బ్రోకర్లు, ట్రేడర్లు టీఆర్ నంబర్లతో అక్రమ ఖాతాలు సృష్టించి సీసీఐకి పత్తిని అమ్ముకున్నారని చెప్పారు. ఒక్కో క్వింటాల్‌పై రూ.2 వేల దోపిడీ జరిగిందన్నారు. కుట్రలో భాగంగానే కొనుగోళ్లను ఆలస్యంగా ప్రారంభించారన్నారు. 25 లక్షల మంది రైతుల కష్టాన్ని కాంగ్రెస్ నేతలు దోపిడీ చేశారని, సిట్టింగ్ జడ్జితో పత్తి కుంభకోణంపై దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు.

## హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరులైన్ల రహదారికి ప్రయత్నాలు!: కిషన్‌రెడ్డి

మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్ల నిర్మాణం వేగవంతమైందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గత పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ 33 జిల్లాల్లో 32 జిల్లాల నుంచి జాతీయ రహదారులు వెళ్తున్నట్లు చెప్పారు.

"రోడ్లు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయి. రహదారుల అనుసంధానం అన్నిటికంటే ముఖ్యమైనది. అందుకే వాజ్‌పేయీ హయాంలో ఎన్డీయే ప్రభుత్వం 'స్వర్ణ చతుర్భుజి' పథకాన్ని తీసుకొచ్చింది. 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానిని నిలిపివేసింది. రోడ్ల నిర్మాణంపై రూ.లక్షల కోట్లు ఎందుకని ఆనాడు విమర్శించారు. 2014లో తెలంగాణలో 2,500 కి.మీ మేర జాతీయ రహదారులు ఉండేవి. పదేళ్ల తర్వాత అవి 5,200 కిలోమీటర్లకు చేరుకున్నాయి.

తెలంగాణలో రింగ్ రోడ్ల అభివృద్ధి జరుగుతోంది. అనుసంధానం కోసం మోదీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చు పెడుతోంది. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నాం. హైదరాబాద్-శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్ల నిర్మాణం చేపడుతున్నాం. హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నాం" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

## దోపిడీ కోసమే అమరావతి నిర్మాణం:

### మాజీ మంత్రి అంబటి సంచలన ఆరోపణలు

దోపిడీ చేయాలనే ఆలోచన తప్ప అమరావతిని నిర్మించాలన్న ఆలోచన కూటమి వాళ్లకు లేదని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. అమరావతి నిర్మాణం పున:ప్రారంభంపై ఆయన స్పందించారు. అప్పు తెచ్చేది అమరావతి నిర్మాణం కోసం కాదని, కూటమి నేతలు దోచుకోవడానికి అప్పు తెస్తున్నారని అంబటి ఆరోపించారు. జాతీయ రహదారి నిర్మాణానికి ఒక కిలోమీటర్‌కు రూ.20 కోట్లు అయితే రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇలా కాంట్రాక్టర్ల ద్వారా దోచుకోవడానికి సిద్ధమయ్యారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఇవాళ ఎలాంటి సంక్షేమ పథకాలు అమల్లో లేవని అంబటి వ్యాఖ్యానించారు.

"అప్పు చేయడం వల్ల రాష్ట్రం తీవ్ర సంక్షోభంలో పడబోతోంది. రాష్ట్రంలో రూపాయి అదాయం లేదు. రాబడులు, ఆదాయం ఉంటే అద్భుతమైన నగరాన్ని నిర్మిస్తే సంతోషమే. కానీ అప్పు చేసి అమరావతినే అభివృద్ధి చేస్తే ఏం లాభం. మిగిలిన ప్రాంతాల పరిస్థితి ఏంటి. అమరావతిని అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి లేదని, అప్పు తెచ్చి దోచుకోవాలని చూస్తున్నారు. " అని అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆ విషయంలో ఎంపీల మౌనానికి అర్థం ఏంటి..

రాష్ట్రానికి మంజూరైన నరేగా పని దినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. 2024-25లో 12.22 కోట్ల పని దినాలను మంజూరు చేసింది. ఈ ఏడాది 6.5 కోట్ల పని దినాలకే పరిమితం చేసింది. రేవంత్ రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా సాధించిందేమీ లేదు అని హరీశ్‌రావు మండిపడ్డారు.

కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలున్నా ప్రయోజనం లేదు. తెలంగాణకు జరిగే అన్యాయంపై స్పందించకపోవడం దుర్మార్గం. 4 నెలలుగా ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించడం లేదు. వారి జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయి. కేంద్రం వెంటనే నరేగా పని దినాలను పెంచాలి. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల జీతాలు చెల్లించాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలి.

### ఇందిరమ్మ ఇండ్లకు అర్హులకే లబ్ధి -అవినీతిపై కఠినంగా వ్యవహరిస్తామన్న మంత్రి పొంగులేటి

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అవినీతి జరిగినా సహించబోమని, నిజమైన అర్హులకు మాత్రమే ఇళ్లు కేటాయించనున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. శిక్షణను పూర్తి చేసిన 390 మంది యువ అసిస్టెంట్ ఇంజినీర్లకు సర్టిఫికెట్లు అందజేసిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ



ఇంజినీర్ల పాత్ర ఇందిరమ్మ పథకం విజయానికి కీలకమని పేర్కొన్నారు.

ఇళ్ల పంపిణీలో పార్టీ ప్రాధాన్యత ఉండదని స్పష్టం చేసిన మంత్రి, అర్హత ఉన్న ప్రతి పేద కుటుంబానికి రాజకీయ ప్రభావం లేకుండా %-% ఇండ్లు అందించడమే లక్ష్యమని తెలిపారు. "ఇళ్ల నిర్మాణానికి వచ్చిన ఇంజినీర్లు కూడా పేద కుటుంబాల నుంచి రావడం వలన, పేదల అవసరాలను వారు బాగా అర్థం చేసుకుంటారు" అని చెప్పారు. అలాగే, ఎలాంటి ప్రలోభాలకు లోనవకుండా, అవినీతికి తావు ఇవ్వకుండా పనిచేయాలని ఇంజినీర్లను ఆయన కోరారు.ప్రతి ఇంటి నిర్మాణం 600 చదరపు మీటర్లలోపే ఉండాలని సూచించారు. ఈ పరిమితిని మించితే, ఆ ఇంటికి తదుపరి విడత నిధులు అందజేయబోమని హెచ్చరించారు. మొత్తం నాలుగు దశల్లో ఇళ్లకు నిధులు విడుదల చేస్తామని తెలిపారు.

ప్రతి సోమవారం అర్హులకు నిధులు విడుదల చేయనున్నామని పేర్కొన్న మంత్రి, ఆ తర్వాత ప్రతి ఇంటిని నిఖార్సైన స్థాయిలో పరిశీలించేందుకు ఇంజినీర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందని వివరించారు. పథకాన్ని పారదర్శకంగా, నిబద్ధతతో అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

## ప్రభుత్వంతో చర్చలకు సిద్ధమన్న తెలంగాణ ఆర్టీసీ జేఏసీ..

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) ఉద్యోగుల సమ్మెకు సంబంధించి తాజా పరిణామాలు సానుకూల దిశగా కొనసాగుతున్నాయి. మే 7వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిచ్చిన ఆర్టీసీ జేఏసీ, తాజా పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం తో చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. మే డే సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ మార్పుకు దారితీశాయి.

ఆర్టీసీ ఉద్యోగుల ఆందోళనలపై సీఎం స్పందిస్తూ, వారి సమస్యలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని తెలిపారు. సంస్థకు ఆర్థికంగా ఇబ్బంది కలగకుండా, ఉద్యోగుల హక్కులు కాపాడే మార్గంలో చర్చలు జరుపుదామని ఆయన సూచించారు. "ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు కొంత సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకున్న తర్వాత ఉద్యోగుల సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

ఈ వ్యాఖ్యలపై ఆర్టీసీ జేఏసీ స్పందిస్తూ, సీఎంపై నమ్మకంతో చర్చలకు సిద్ధమన్నది. తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించడాన్ని సానుకూలంగా స్వీకరిస్తున్నామని తెలిపింది. పీఆర్సీ అమలు, పెండింగ్ బకాయిల చెల్లింపు, సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలన్న డిమాండ్ల పరిష్కారానికి చర్చలే మార్గమని జేఏసీ నేతలు అభిప్రాయపడ్డారు.

ఇటీవలి పరిణామాల నేపథ్యంలో, మే 7న ప్రకటించిన నిరవధిక సమ్మెను నివారించే అవకాశాలు కనిపిస్తున్నాయి. చర్చలు విజయవంతంగా జరిగితే, ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరికే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## పాక్ పై భారత్ బ్యాన్.. ఇక అన్ని దిగుమతులు బంద్..

పాకిస్తాన్ అండతో రెచ్చిపోతున్న ఉగ్రవాదులు కొన్ని రోజుల కిందట ఇండియన్ స్విట్జర్లాండ్ గా పేరొందిన టూరిస్ట్ స్పాట్ పెహల్గావ్ లో చేపట్టిన దాడి అమాయక ప్రజల ప్రాణాలను బలిగొన్న సంగతి తెలిసిందే. అయితే ఈసారి మోదీ సర్కార్ దీనిని చాలా సీరియస్ గా తీసుకుంది. తూతూమంత్రగా ఆంక్షలు చర్యలు వంటివి కాకుండా అవసరమైతే యుద్ధానికైనా సిద్ధం అన్నట్లుగా రెండు దేశాల మధ్య పరిస్థితులు మారిపోయాయి. ఇందులో భాగంగా ముందు సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన భారత్.. ఆ తర్వాత అనేక దౌత్యపరమైన చర్యలకు దిగింది. ఈ క్రమంలో ఇండియాలో ఉన్న పాకిస్థానీలను తమ దేశానికి వెంటనే తిరిగి వెళ్లాలని కూడా సూచించింది. ఈ క్రమంలోనే తాజాగా భారత్ పాక్ నుంచి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి వ్యాపారాన్ని కొనసాగించకూడదని నిర్ణయించింది. దాయాది దేశం నుంచి అన్ని దిగుమతులను వెంటనే నిలిపివేయాలని కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజా నోటిఫికేషన్లో పేర్కొంది. తదుపరి ఆదేశాలు జారీ చేసేంత వరకు ఫారెన్ ట్రేడ్ పాలసీ 2023 కింద పాక్ నుంచి ఎలాంది దిగుమతులు చేపట్టరాదని కేంద్ర ప్రభుత్వం తన ఆదేశాల్లో స్పష్టం చేసింది. జాతీయ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా తాజా ఆదేశాలు జారీ అయ్యాయని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ నోటిఫికేషన్‌లో పేర్కొంది. అయితే ఈ నిషేధానికి విరుద్ధంగా ఏదైనా మినహాయింపు కావాలంటే అందుకు భారత ప్రభుత్వం నుంచి ఆమోదం తప్పనిసరి. గతనెల 22న పర్యాటకులపై ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలను కోల్పోయిన తర్వాత భారత్ పాక్ పై అన్ని మార్గాల్లో ఒత్తిడిని పెంచుతోంది. పెహల్గావ్ దాడికి భాద్యులు ప్రపంచంలో ఏ మూలన దాగి ఉన్నా వారిని వెతికి తీసుకొస్తామని, వారిని చట్టం ముందు నిలబెడతామని ప్రధాని మోదీ ప్రకటించిన తర్వాత వరుస చర్యలతో పాక్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది.

## మరింత కఠినంగా డ్రైవింగ్ లైసెన్స్ ప్రాసెస్.

తెలంగాణలో డ్రైవింగ్ లైసెన్స్ ప్రాసెస్ మరింత కఠినతరం కానుంది. డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షా విధానాన్ని సమూలంగా మార్చేందుకు రాష్ట్ర రవాణాశాఖ సిద్ధమవుతోంది. ప్రస్తుతం కేవలం ఖాళీ మైదానంలో వాహనం నడిపించి లైసెన్స్ పొందుతున్న విధానానికి తెరపడనుంది. కొత్త విధానంలో డ్రైవింగ్ నైపుణ్యాన్ని కేవలం ట్రాక్‌పైనే కాకుండా అత్యాధునిక సిమ్యులేటర్ పరికరంతో శాస్త్రీయంగా పరీక్షించనున్నారు. ఈ ప్రతిపాదనలకు రవాణాశాఖ సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది.

ప్రస్తుతం అమల్లో ఉన్న విధానంలో డ్రైవింగ్ లైసెన్స్ కావాల్సిన అభ్యర్థులు ఖాళీ మైదానంలోని '%ఎ%', '%వా%', '8' ఆకారపు ట్రాక్‌లపై వాహనం నడిపితే డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేస్తున్నారు. రివర్స్ డ్రైవింగ్‌లో నైపుణ్యం లేకపోయినా.. కొందరు దళారుల సహాయంతో సులభంగా డ్రైవింగ్ టెస్ట్ పాసవుతున్నారు. ఇలా సరైన డ్రైవింగ్ నైపుణ్యం లేని వారు రోడ్లపై వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. లేదా వారు ఇతరుల ప్రమాదాలకు కారణమవుతున్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య ఏటికేడు పెరుగుతోంది. 2023లో 22,093 ప్రమాదాలు జరగగా.. 2024 నాటికి అది 25,934కు చేరుకుంది. ఈ ప్రమాదాల్లో వరుసగా 28,682, 31,559 మంది బాధితులయ్యారు. ఈ ప్రమాదాలకు సరైన డ్రైవింగ్ రాకపోవడం ఒక ముఖ్య కారణమని గుర్తించిన రవాణాశాఖ, డ్రైవింగ్ నైపుణ్యాన్ని మరింత కఠినంగా పరీక్షించాలని నిర్ణయించింది.

కొత్త విధానంలో భాగంగా.. మైదానంలోని టెస్ట్ ట్రాక్‌తో పాటు, సిమ్యులేటర్‌పై కూడా డ్రైవింగ్ పరీక్ష నిర్వహించనున్నారు. సిమ్యులేటర్ అనేది నిజమైన కారు నమూనాను పోలి ఉండే ఒక పరికరం. ఇందులో కారులో ఉండే స్టీరింగ్, క్లచ్, బ్రేక్, గేర్లు అన్నీ ఉంటాయి. హార్డ్‌వేర్‌తో పాటు, ఎదురుగా ఒక స్క్రీన్ ఉంటుంది. దానిపై సాఫ్ట్‌వేర్ ద్వారా రహదారి, ఇతర వాహనాలను చూడవచ్చు. సిమ్యులేటర్‌పై అభ్యర్థి స్టీరింగ్ తిప్పడం, గేర్లు మార్చడం వంటి చర్యలను బట్టి స్క్రీన్‌పై వాహనం కదులుతుంది. పక్కనుంచి ఇతర వాహనాలు వెళుతున్నట్లు కూడా ఉంటుంది. అంతేకాకుండా, వర్షం లేదా పొగమంచు వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులను కూడా సిమ్యులేటర్‌లో సృష్టిస్తారు. అప్పుడు అభ్యర్థి డ్రైవింగ్ నైపుణ్యం ఎలా ఉందో విశ్లేషిస్తారు.

డ్రైవింగ్ పరీక్షకు హాజరయ్యే వారి ముఖ కవళికలు కెమెరాల్లో రికార్డ్ అవుతాయి. అధిక ట్రాఫిక్ ఉన్నప్పుడు లేదా ఇతర వాహనాలు దగ్గరగా వస్తున్నప్పుడు అభ్యర్థి ఎలా స్పందిస్తున్నారు, ఒత్తిడికి గురవుతున్నారా? లేదా? అనే విషయాలను కూడా విశ్లేషిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 61 ఆర్టీవో కార్యాలయాలు ఉండగా.. మొదటి దశలో 18 కార్యాలయాల్లో 34 సిమ్యులేటర్లను ఏర్పాటు చేయాలని రవాణాశాఖ ప్రతిపాదించింది. ఈ సిమ్యులేటర్లను ప్రైవేట్ సంస్థల ద్వారా ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ పరీక్ష నిర్వహణకు అతి తక్కువ ఫీజును ప్రతిపాదించే సంస్థను టెండర్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేస్తారు. ఫీజుల రూపంలో వచ్చే ఆదాయంలో 50 శాతం రవాణాశాఖకు వచ్చేలా అధికారులు నిబంధనలు రూపొందిస్తున్నారు.

## కేంద్ర కులగణన ప్రకటన.. తెలంగాణ సర్కార్ విజయమే.. డిప్యూటీ సీఎం భట్టి

తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన కులగణనకు కేంద్రం అనుకూలంగా స్పందించడం రాష్ట్ర ప్రభుత్వ విజయమేనని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభిప్రాయపడ్డారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో రామలింగేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

తెలంగాణ ప్రభుత్వం ముందుచూపుతో చేపట్టిన కులగణన దేశానికి మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. ఈ గణనను ప్రభుత్వ విధానాల రూపకల్పనలో భాగంగా పరిగణలోకి తీసుకుంటామని పేర్కొన్నారు. కులగణన ఫలితాలను ప్రజల్లోకి చేర్చే బాధ్యత పార్టీ శ్రేణులదేనని సూచించారు.

బీసీ ప్రజలు ప్రభుత్వానికి మరింతగా మద్దతుగా నిలవాలని కోరిన డిప్యూటీ సీఎం, దేశవ్యాప్తంగా సామాజిక సమానత్వం కోసం రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' సందర్భంగా కులగణనపై డిమాండ్ చేసిన విషయం గుర్తు చేశారు. రాష్ట్ర అసెంబ్లీలో బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని వివరించారు.

మునుపటిదాకా కులగణనపై విమర్శలు చేసిన బీజేపీ, ఇప్పుడు అదే దారిలోకి రావడం సానుకూల పరిణామమని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల ఒత్తిడికి దిగొచ్చి కులగణనను అంగీకరించడం దేశ ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.

## 'ఆత్మాహుతికి బాంబు ఇవ్వండి.. పాకిస్థాన్ వెళ్తా': కర్ణాటక మంత్రి

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడి తో భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ ఘటనకు ప్రతీకారంగా దాయాదిని గట్టి దెబ్బకొట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా కర్ణాటక మంత్రి బీజడ్ జమీర్ అహ్మద్‌ఖాన్ చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఆత్మాహుతికి బాంబు ఇస్తే పాక్‌పై పోరాటానికి తాను సిద్ధమేనని ఆయన వ్యాఖ్యానించారు.

"పాకిస్థాన్ ఎప్పటికీ భారత్‌కు శత్రు దేశమే. ఆ దేశంతో మనకు ఎలాంటి సంబంధాలు లేవు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా అంగీకరిస్తే.. ఆ దేశంపై యుద్ధాన్ని ప్రారంభించేందుకు నేను సిద్ధం. ఆత్మాహుతికి నాకొక బాంబు ఇవ్వండి" అని ఆయన అన్నారు. అంతకుముందు కూడా పహల్గాం దాడిని మంత్రి ఖండించారు. ఇది చాలా హేయమైన చర్య అని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడేందుకు మనమంతా ఏకమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

## మిమ్మల్ని వదిలేది లేదు.. బీఆర్ఎస్ నేతలకు సీతక్క వార్నింగ్

కేసీఆర్ ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో స్కీముల పేరుతో స్కామ్ లు చేశారని అలాంటివారిని వదిలేది లేదన్నారు. ఇవాళ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం బత్తులపల్లిలో సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీతక్క గొర్రెల పంపిణీ స్కీమ్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ స్కీమ్ కింద పేద ప్రజల వద్ద నుంచి డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూలు చేస్తామన్నారు. మా ప్రభుత్వ ఈ పథకాన్ని వినూత్నంగా అమలు చేస్తామని చెప్పారు. వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రబంచ దేశాల సుందరీమణులను రామప్ప టెంపుల్ కు ఆహ్వానిస్తున్నామని చెప్పారు.

మరో వైపు గొర్రెల స్కామ్ కేసులో ఏసీబీ దూకుడు పెంచింది. కీలక నిందితులైన మొయినుద్దీన్ ఇంటిలో ఏసీబీ సోదాలు నిర్వహించి కీలక పత్రాలు సేకరించింది. అతడి ఖాతా నుంచి అతడి భార్య అకౌంట్ కు భారీగా డబ్బు బదిలీ అయినట్లు గర్తించారు. ఆయితే ఈ కేసులో మొయినుద్దీన్ తో పాటు ఆయన కుమారుడు ఇక్రముద్దీన్ పాత్ర కీలకంగా ఉందని దర్యాప్తు అందికారులు చెబుతున్నారు. ఈ తండ్రికోడుకులిద్దరు ప్రస్తుతం పరారీలో ఉండగా వారిని వెన్కకి రప్పించేందుకు లుక్ ఔట్ నోటీసులు జారీ చేశారు.

## "చిచ్చుబుడ్డి తుస్సుమంది" - ప్రధాని మోదీపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు

అమరావతికి ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గారు కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా విమర్శించారు. 2015లో ఇచ్చిన హామీలను మళ్లీ గుర్తు చేస్తూ, మోదీ వాగ్దానాలపై ఘాటుగా స్పందించారు.

విభజన చట్టం ప్రకారం పూర్తి బాధ్యత కేంద్రానిదే

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 94(3) సెక్షన్ ప్రకారం నవ్యాంధ్ర రాజధాని నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పూర్తిగా కేంద్ర ప్రభుత్వ బాధ్యతగా పేర్కొన్నారామె. ఈ నేపథ్యంలో, కేంద్రం ఇప్పటి వరకు ఏ మాత్రం నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు.

2015లో మట్టి కొట్టిన మోదీ.. ఇప్పుడు సున్నం కొట్టి వెళ్ళారా?

ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ షర్మిల గారు, "ఆనాడు మట్టి కొట్టి ఏమీ చేయకుండా వెళ్లిన మోదీ, ఇప్పుడు కూడా ఖాళీ మాటలతోనే ప్రజలను మభ్యపెడుతున్నారు" అని వ్యాఖ్యానించారు. గతంలో చెప్పిన అభివృద్ధి హామీలు వాస్తవానికి దూరంగా ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు.

అబద్ధాలతో మోసం – చంద్రబాబుపై కూడా ఆగ్రహం

వైఎస్ షర్మిల గారు, కేంద్రాన్ని నమ్మడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు తిరిగి మోసపోతున్నారని అన్నారు. "అప్పుడు రాత్రి గోతిలో పడ్డ చంద్రబాబు, ఇప్పుడు మళ్లీ మోదీని పిలిచి అదే గోతిలో పగలు పడుతున్నారు" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న సమయంలో మరింత అప్పు తీసుకోవడాన్ని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు.

అమరావతికి నిధులేమి? హామీలేమి?

"అమరావతి నిర్మాణానికి అవసరమైన లక్ష కోట్ల రూపాయలలో కేంద్రం ఒక్క రూపాయి అయినా ప్రకటించిందా? చట్టబద్ధత ఇస్తున్నామని ప్రకటించిందా?" అని ప్రశ్నించిన షర్మిల గారు, కేంద్రం రాజధాని నిర్మాణ బాధ్యత నుంచి తప్పించుకుంటోందని విమర్శించారు.

ప్రజలు మోసపోకూడదు – కాంగ్రెస్ హెచ్చరిక

విభజన హామీలను నిర్వర్తించకుండా, టైమ్‌బౌండ్ షెడ్యూల్ ఇవ్వకుండా కేంద్రం రాష్ట్ర ప్రజల ఆశలపై నీళ్లు చల్లుతోందని వైఎస్ షర్మిల అన్నారు. మరోసారి కేంద్రం మాటలు నమ్మి మోసపోకూడదని ఆమె రాష్ట్ర ప్రజలకు సూచించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై డీకే అరుణ విమర్శలు - హామీల అమలులో విఫలమని ఆరోపణ




రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని బీజేపీ ఎంపీ డీకే అరుణ విమర్శించారు. శనివారం మహబూబ్‌నగర్ బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజల ఆకాంక్షల మేరకు బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు.

కులగణన అంశంపై స్పందించిన అరుణ, ఇది పూర్తిగా తప్పుడు విధానంతో నడిచిందని విమర్శించారు. కేవలం ఎన్నికల ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ఈ అంశాన్ని ప్రస్తావించిందని అన్నారు. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చే ప్రస్తావన తగదని, ఇది బీసీలకు అన్యాయం చేస్తుందని అభిప్రాయపడ్డారు.

1931లో చివరిసారిగా కులగణన జరిగిందని గుర్తు చేసిన ఆమె, 2026లో డీ లిమిటేషన్‌కు అవకాశం ఉందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమే బీసీలు, ఓసీలకు సముచిత న్యాయం చేసే నాయకుడని అన్నారు. జనగణనతోపాటు కులగణన చేపట్టడం మోదీ సంకల్పశక్తికి నిదర్శనమని తెలిపారు.

ఇక గృహ నిర్మాణ అంశంపై మాట్లాడుతూ, పార్టీ పరంగా కాకుండా ప్రతీ పేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు లభించాలన్నదే బీజేపీ ఆశయం అని తెలిపారు. ఎమ్మెల్యేలు మాత్రమే కాక ఎంపీలకు కూడా కోటా కల్పించాలన్న డిమాండ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ ద్వారా తెలియజేస్తానని వెల్లడించారు.

## రెండోరోజు ఏసీబీ కస్టడీకి నీటిపారుదలశాఖ ఈఎన్‌సీ హరిరామ్



ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టైన గజ్వేల్ ఇంజినీర్-ఇన్-చీఫ్(ఈఎన్‌సీ) హరిరామ్ (సస్పెండెడ్)ను ఏసీబీ అధికారులు రెండో రోజు ప్రశ్నిస్తున్నారు. ఆయనను ఐదు రోజుల కస్టడీకి ఏసీబీ కోర్టు అనుమతి ఇవ్వగా.. శుక్రవారం అధికారులు విచారించారు. నిన్న మొదటి రోజు ఏసీబీ ప్రశ్నలకు ఆయన సరిగా స్పందించలేదని సమాచారం. నేడు రెండో రోజు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. హరిరామ్‌ను అరెస్ట్ చేసిన అనంతరం అతడికి సంబంధించి అధికారికంగానే సుమారు రూ.13 కోట్ల మేర ఆదాయానికి మించిన ఆస్తుల్ని ఏసీబీ గుర్తించింది.

క్రాంతి KR TV
# తెలంగాణ
epaper.krtvnews.com

## వైభవంగా బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం



మోత్కూర్ ,03మే (క్రాంతి న్యూస్) :యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రం కొండగడప లో బొడ్రాయి పండగమహోత్సవంలో పాల్గొన్ని ధ్వజస్తంభానికి కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఈకార్యక్రమంలో APIDC మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనరసింహ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు ఎర్రవెల్లి యాదమ్మ యాదయ్య,లెంకల సుజాత వేణు, కస్తూరి వీరాస్వామి,తొంట యాదగిరి, మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,పోచం జగన్నాథ్,మలిపెద్ది మల్లారెడ్డి, బాలరాజు , మందుల సురేష్, గుండు శ్రీను,అన్నెపు నర్సింహా,సుంకిశాల అనిల్,శేఖరా చారి తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు
## కాకులమర్రి లక్ష్మణ్ బాబు జన్మదిన వేడుకలు..



ములుగు జిల్లా ,03 మే ( క్రాంతి న్యూస్ ): ములుగు మండలంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు సందర్భంగా పార్టీ కార్యాలయంలో కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్, మాజీ ఎంపిటిసి గొర్రె సమ్మయ్య, సత్యనారాయణ రావు, మండల ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు, సీనియర్ నాయకులు వేల్పుల సత్యం, గడ్డమీద భాస్కర్, బుల్లెట్ ఓదెలు, ఆదిరెడ్డి, ముడుతనపల్లి మోహన్, మెరుగు సంతోష్, దూడబోయిన శ్రీనివాస్, నేరెళ్ల శంకర్, వాకుండోత్ రాందాస్, గజ్జి నగేష్, డిస్టిక్ సోషల్ మీడియా నాయకులు నాజర్, కోడపాక మహేందర్, బొమ్మినేని సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



ములుగు,03 మే (క్రాంతిన్యూస్ ):ములుగు మండలం ప్రేమ్ నగర్ గ్రామానికి చెందిన నద్దునూరి సుదర్శన్ సువర్ణ ల కుమార్తె చిరంజీవి తేజస్విని కి నూతన వస్త్ర పుష్పాలంకరణ నిర్వహించగా ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ల సూచనలతో చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోడ రఘు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఓంప్రకాష్ , ములుగు పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోడ సతీష్ ,గుగ్గిళ్ళ సృజన్ తదితరులు.పాల్గొన్నారు.

## రెజ్లింగ్ సద్వినియోగం చేసుకొని మంచి క్రీడాకారులు ఎదగాలి

**డి.వై.ఎస్.ఓ. పరంధామ రెడ్డి**



భద్రాద్రి కొత్తగూడెం ,03 మే ( క్రాంతి న్యూస్ ):జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో 3 ఇంక్లైన్ లోని తెలంగాణ క్రీడ మైదానం నందు ఏర్పాటుచేసిన రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరాన్ని శనివారం ఉదయం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా క్రీడా అధికారి ఎం. పరంధామ రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర్ రెడ్డి, లు పాల్గొని శిక్షణ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు ఈ శిబిరంలో పరిసర ప్రాంతాలకు చెందిన50 మంది బాల,బాలికలు ఉత్సాహంతో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారి ఉద్దేశించి జిల్లా క్రీడా అధికారి ఎం. పరంధామ రెడ్డి మాట్లాడుతూ బాల,బాలికలంతా వేసవి సెలవులను వృధా చేసుకోకుండా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొని ఆరోగ్యం ,మానసిక ఉల్లాసం ,ఏకగ్రతతో పాటు , క్రమశిక్షణ తో క్రీడాకారులుగా ఎదిగే అవకాశం ఉంది క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కలెక్టర్ కల్పిస్తున్నారు కాబట్టి అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు

జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ శిక్షణ శిబిరంలో అందరూ పాల్గొని మంచి క్రీడాకారులుగా ఎదిగి ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా రిజర్వేషన్ ని పొంది మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి. రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరం ఇంచార్జ్ పి.కాశీ హుస్సేన్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి సభ్యులు జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నాగ సీతారాములు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చైర్మన్ కే.మహిదర్ జిల్లా జూడో అసోసియేషన్ అధ్యక్షులు ఐ.ఆదినారాయణ, క్రీడా సంఘాల ప్రతినిధులు ఎం .రమేష్, జి.కృష్ణ, బి.బుచ్చయ్య, బాలకృష్ణ, పి.నాగేందర్ పలువురు కోచ్ లు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంప్ యజమానులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురాకూడదు..!

**నిబందనల ప్రకారం ఇసుక ర్యాంప్ లు నడపాలి.**
**ఎక్కబడితే అక్కడ లారీలను నిలిపి సామాన్య ప్రజలను ఇబ్బందికి గురిచేస్తే సహించేది లేధు**
**అవసరమైతే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి ర్యాంప్ ల రద్దుకు మద్దతిస్తాం**
**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సూర్య**



ములుగు జిల్లా ,,03 మే ( క్రాంతి న్యూస్ ):ములుగు జిల్లాలోని పలు ఇసుక ర్యాంప్ లల్లో ర్యాంప్ ఓనర్లు తమ ఇష్టానుసారంగా ర్యాంప్ లని నడుపుతూ ప్రజా ప్రబుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విదంగా వ్యవహరిస్తున్నారని ఎక్కడపడితే అక్కడ నిబంధనలకు విరుద్ధంగా లారీలను పార్కింగ్ చేస్తూ రహదారిపై ప్రయానించే అమాయక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చాలా గ్రామాల నుండి తమకు పిర్యాదులు చేస్తున్నారని మంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సూర్య అన్నారు

ఎక్కడ పడితే అక్కడ నిబంధనలకు విరుద్దంగా లారీలను నిలిపి వేయడం వళ్ళ వాహనదారులకు మరియూ ప్రయాణికులకు ఇబ్బందికర వాతవరనము నెలకొంటుంది అని కొన్ని చోట్ల ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం వాటిల్లుతుంది అని అది ప్రజా శ్రేయస్సుకు ప్రమాధాకరం అని అన్నారు కాంట్రాక్టర్లు ఇసుకరాంప్ యజమానులు ప్రజా సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని ముందు లారీలకు పార్కింగ్ ప్లేసుని కేటాయించిన తర్వాతే ర్యాంప్ నిర్వాహన చేయాలని కోరారు లేని యెడల ప్రజల కు ఇబ్బంది కలిగించే వారిపై ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి కటిన చర్యలు తీసుకునేలా లేదా ఆ ర్యాంప్ లని నిలిపివేసేలా చర్యలుంటాయని అన్నారు ప్రజా శ్రేయస్సే మన సీతక్క లక్ష్యం అని ప్రభుత్వానికి ర్యాంప్ నిర్వాహుకుల నుండి ఎటువంటి చెడ్డ పేరు వచ్చిన సహించేది లేదని సూర్య అన్నారు.

## కొత్తగూడెం ఏరియా సింగరేణి ఆధ్వర్యంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరం ప్రారంభం



భద్రాద్రి కొత్తగూడెం ,03 మే (క్రాంతి న్యూస్ ):సింగరేణి వ్యాప్తముగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగముగా ఈ ఏడాది కూడా సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యం లో 2025-26 సంవత్సరంకు గాను 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు (బాలురు మరియు బాలికలకు) మరియు కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 3వ తారీఖు నుండి 28.05.2025 వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహణలో భాగంగా ఈరోజు తేదీ 03.05.2025 (శనివారం)న కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జిఎం జివి కోటిరెడ్డి ముఖ్యఅతిథిగా శిక్షణ శిబిరాన్నికి హాజరై ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్ ఓటు జిఎం మాట్లాడుతూ వేసవి సెలవులలో సింగరేణి ఉద్యోగస్తుల 18 సంవత్సరాలలోపు పిల్లలు (బాలురు మరియు బాలికలు) కు సింగరేణి సంస్థ ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి చిన్నారులకు క్రీడా స్పూర్తిని పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని క్రీడలు మానసిక ఉల్లాసానికి మరియు శారీరక దారుఢ్యానికి మరియు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి అందువల్ల పిల్లలలో క్రీడా స్పూర్తితో పాటు వ్యక్తిగత వికాసాన్ని కూడా ఉపయోగకరంగా ఉంటుందని అందువలన ఈ శిక్షణ శిబిరానికి క్రమశిక్షణతో, నిబద్ధతతో శిక్షణ సమయాలలో హాజరై పిల్లలందరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

అనంతరం క్రీడలకు శిక్షణ ఇచ్చే కోచ్ లతో పరిచయ కార్యక్రమం నిర్వహించి అనంతరం వాలీబాల్ క్రీడను పిల్లలతో ఆడడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి జనరల్ సెక్రెటరీ వి.మల్లికార్జున రావు, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, డిజిఎం (పర్సనల్), బి.శివకేశవరావు, హానర్బుల్ సెక్రెటరీ ఎండి. ఖలీల్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జె.రాంబాబు స్పోర్ట్స్ నెంబర్ సిహెచ్.సాగర్, కే.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుద్రంపూర్ ప్రిన్సిపాల్ బాలాజీ, స్కూల్ ఆటల అధ్యాపకులు కవిత అలాగే క్రీడలకు శిక్షణ ఇచ్చు శిక్షకులు మరియు క్రీడలను నేర్చుకొనుటకు వచ్చిన పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు

**: జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్.**



వికారాబాద్ ,03 మే (క్రాంతి న్యూస్ ):ఆదివారం మే 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఎలాంటి అవాంతరాలు లేకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా పోలీస్ అధికారి కె. నారాయణ రెడ్డి తెలిపారు.వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని మొత్తం 5 పరీక్షా కేంద్రాలను గుర్తించామని, వీటిలో 1193 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. పరీక్ష మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతుందని ఆయన తెలియజేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతల రీత్యా సి ఆర్ పీ సి, సెక్షన్ 144 అమలులో ఉంటుందని తెలిపారు. ఎవ్వరూ పరీక్షా కేంద్రాల సమీపంలో అనవసరంగా గుమిగూడవద్దని, తల్లిదండ్రులు మరియు గార్డియన్లు అభ్యర్థులను డ్రాప్ చేసి వెంటనే ప్రదేశాన్ని విడిచిపెట్టాలని సూచించారు.పరీక్ష కేంద్రాల సమీపంలో ని జిరాక్స్ కేంద్రాలు మూసివేసి వేయాలని ఎస్పీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

# ఏపీలో ఆ ప్రభుత్వ ఉద్యోగులకు ప్రమోషన్లు.. ఎన్నో ఏళ్ల కల నెరవేరిన వేళ, ఆదేశాలు వచ్చేశాయి

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోంది. ఇటీవల ఉద్యోగులకు పెండింగ్ ఉన్న బకాయిల్ని చెల్లించగా.. ఆ తర్వాత ఆయా శాఖల్లో అధికారులు, ఉద్యోగుల ప్రమోషన్లు, కారుణ్య నియామకాలను చేపట్టింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలో ఇటీవల ప్రమోషన్లు చేపట్టారు. తాజాగా ఏపీఎస్ఆర్టీసీలో ఉద్యోగులకు పదోన్నతులపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఆర్టీసీ (పీడీటీ)లో ఉద్యోగుల మెరిట్ రేటింగ్ రిపోర్టులను (ఎంఆర్ఆర్స్) పరిగణలోకి తీసుకుని ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ శాఖల్లో ఏసీఆర్స్ (వార్షిక రహస్య నివేదికలు)ను పరిగణలోకి తీసుకుంటారు.. ఆర్టీసీలో మాత్రం ఎంఆర్ఆర్స్ (మెరిట్ రేటింగ్ రిపోర్టులు)ను పరిగణలోకి తీసుకుంటారు. ఈ నిర్ణయంతో దాదాపు 110 మంది అధికారులకు పదోన్నతులు లభించే అవకాశం ఉంది అంటున్నారు.



ఇటీవల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, రీజినల్ మేనేజర్, సీనియర్ స్కేల్ అధికారి, చీఫ్ మేనేజర్, డిప్యూటీ చీఫ్ ఎకౌంట్స్ అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వంటి పోస్టులకు పదోన్నతులు ఇవ్వడానికి ఒక కమిటీ సమావేశమైంది. ఆ సమయంలో ఆర్టీసీ అధికారులు, పదోన్నతులకు అర్హులైన ఉద్యోగుల ఎంఆర్ఆర్ఎస్‌ను అందజేశారు. 2020 జనవరి నుంచి ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారారు.. దీంతో వారికి ఏసీఆర్ఎస్ ఉండాలని, అప్పుడే పదోన్నతులు ఇవ్వగలమని కమిటీ చెప్పింది. ఆర్టీసీ ఉద్యోగులు 2020 జనవరి నుంచి ప్రభుత్వ ఉద్యోగులుగా మారడంతో ఆయా అధికారులకు చెందిన ఏసీఆర్స్ ఉండాలని డీపీసీ పేర్కొని, పదోన్నతులు ఇచ్చేందుకు నిరాకరించింది. ఉద్యోగులకు పదోన్నతులు ఆలస్యమయ్యే అవకాశం ఉండటంతో.. ఈసారి ఎంఆర్ఆర్ఎస్‌ను పరిగణనలోకి తీసుకుని ప్రమోషన్లు ఇవ్వాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో ఉద్యోగులకు ఊరట లభించింది.

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు

ఏపీ ఫైబర్‌నెట్‌కు రూ.112.50 కోట్ల అదనపు నిధులు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎస్ఏఎస్‌సీఐ) కింద 2025-26లో వినియోగించుకునేందుకు అనుమతించాలని సంస్థ ఎండీ ప్రభుత్వాన్ని కోరారు. మౌలిక వసతులు, నిలిచిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను కొనసాగించేందుకు వీలుగా నిధులు అవసరమని పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా అధ్వాన్నంగా ఉన్న 1,250 కి.మీ గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.400 కోట్ల నాబార్డ్ గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి నిధులు (ఆర్ఐడీఎఫ్) మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గుంతలు పూడ్చినా బాగుపడే అవకాశం లేని 191 గ్రామీణ రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నారు. దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాలు, సంస్థలకు చెందిన వ్యవసాయేతర భూములు, దుకాణాల లీజులు, లైసెన్సులను వేలం లేకుండా, కనీస ధరతో సేవా సంస్థలకు కేటాయించేందుకు వీలు కల్పించేలా నిబంధన సవరిస్తూ ప్రభుత్వం శుక్రవారం ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. కనీసం 20 ఏళ్లుగా లాభాపేక్ష లేకుండా సేవా కార్యక్రమాలు నిర్వహించే సంస్థలకు ఈ లీజులు, లైసెన్సులు ఇచ్చేందుకు వీలు కల్పిస్తారు. గరిష్ఠంగా 33 ఏళ్ల వరకే ఇవ్వాలని నోటిఫికేషన్‌లో ప్రస్తావించారు. సవరించిన ఈ నిబంధన 30 రోజుల్లో అమల్లోకి వస్తుందని, ఇంతలో దీనిపై అభ్యంతరాలు, సూచనలు ఉంటే దేవాదాయశాఖ కార్యదర్శికి పంపాలని కోరారు.

# పెంచలకోన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలి



నెల్లూరు,,03 మే ( క్రాంతి న్యూస్ ): పెంచలకోన పెనుశిల లక్ష్మీ నరసింహస్వామి, ఆదిలక్ష్మి అమ్మవార్లను శనివారం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దర్శించుకున్నారు. పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పెంచలకొన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆనం ఆదేశాలు జారీచేశారు.

ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున చలువ పందిళ్లు ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. 12 రోజుల పాటు కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. రెండు నెలల క్రితం పులి సంచరిస్తోందని సోషల్ మీడియాలో వచ్చిన నేపథ్యంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆనం ఆదేశించారు. అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆర్ అండ్ బీ రోడ్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆలయ అర్చకుల సూచనల మేరకు ఆగమ శాస్త్రం ప్రకారం బ్రహోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వెల్లడించారు.

# ప్రతి ఇంటా వ్యాపారవేత్తలను తయారు చేయాలనేది సీఎం ఆలోచన: మంత్రి పార్థసారథి



విజయవాడ,03 మే ( క్రాంతి న్యూస్ ): అమరావతి దేవతల రాజధాని అంటూ ప్రధాని మోదీ ప్రశంసించారని ఏపీ మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్రం నంబర్ 1గా ఎదుగుతుందనే నమ్మకాన్ని ప్రధాని కలిగించారన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. " సీఎం పనితీరు, దూరదృష్టిని ప్రధాని ప్రశంసించారు. రాష్ట్ర యువత కలలను అమరావతి నిజం చేస్తుందని ఆయన చెప్పారు. ఏఐ, గ్రీన్ ఎనర్జీ, హెల్త్ రంగాల్లో అమరావతి అభివృద్ధి చెందాలని ప్రధాని ఆకాంక్షించారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించే లక్ష్యంతో కేంద్రం పని చేస్తోందని చెప్పారు. గత పాలకులు అమరావతిలో విధ్వంసం సృష్టించారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసుకోగలమనే నమ్మకం కలుగుతోంది. సీఎం నాయకత్వంలో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు సాధ్యమే. ప్రతి ఇంటా వ్యాపారవేత్తలను తయారు చేయాలనేది సీఎం ఆలోచన. అందుకు అనుగుణంగా అందరం కలిసి పని చేస్తాం" అని పార్థసారథి తెలిపారు.


# రేషన్‌కార్డుదారులకు నో చింత.. గడువు పెంచిన సర్కార్



అమరావతి,03 మే ( క్రాంతి న్యూస్ ):ఆంధ్రప్రదేశ్‌లో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. కొత్త రేషన్‌కార్డులను జారీ చేసేందుకు కసరత్తు చేపట్టిన సర్కార్.. కార్డుల జారీకి ముందు రేషన్‌కార్డుకు ఈ కేవైసీ ప్రక్రియను మొదలుపెట్టింది. ఇందుకోసం ఓ గడువును కూడా విధించింది. ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డు ఈ కేవైసీ చేసుకునేందుకు గడువు విధించింది సర్కార్. అయితే ఏప్రిల్ 30 తేదీ దాటినప్పటికీ కొందరు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయలేదు. పలు కారణాలతో ప్రజలు ఈ కేవైసీని పూర్తి చేయలేకపోయారు. ఈ క్రమంలో ఇలాంటి వారికి కోసం ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఈ కేవైసీనీ చేసుకునేందుకు గడువును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ గడువును జూన్ 30 వరకు పొడిగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు చేసింది. ఆ గడువు లోపు ఈకేవైసీని పూర్తి చేయాలని స్పష్టం చేసింది.

కాగా.. బోగస్ కార్డులను ఏరివేయడంతో పాటు రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ కేవైసీ ప్రక్రియను తీసుకువచ్చింది ప్రభుత్వం. అందులో భాగంగానే జనవరిలోనే ఈకేవైసీపీ ప్రక్రియను ప్రారంభించింది. ఈకేవీసీ పూర్తి చేసుకునేందుకు ఏప్రిల్ 30 వరకు గడువు విధిస్తూ.. ఆలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయని పక్షంలో రేషన్ సరుకులు నిలిపివేస్తామని అధికారులు ప్రకటనలు ఇచ్చారు. రేషన్‌కార్డులు ఉన్న వారు రేషన్ డీలర్లు, ఎండీయూ వాహనాల వద్దకు వెళ్లి ఈ కేవైసీ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. అలాగే ఆన్‌లైన్‌లో కూడా ఈ కేవైసీని చేసుకునే విధానాన్ని కూడా అమలులోకి తీసుకొచ్చారు. అయితే కొన్ని కారణాల వల్ల చాలా మంది ఈకేవైసీని పూర్తి చేయలేకపోయారు. అలాంటి వారి కోసమే మరో రెండు నెలల పాటు గడువును పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది ఏపీ ప్రభుత్వం.

# ఏపీలో కొత్తగా రైల్వే బైపాస్ లైన్ రూ.296 కోట్లతో.. శంకుస్థాపన



గుంతకల్లు ,03 మే ( క్రాంతి న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ అమరావతిలో జరిగిన భారీ బహిరంగ సభలో రాజధాని పునర్నిర్మాణ పనులతోపాటు వివిధ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.. వీటిలో నేషనల్ హైవేలతో పాటూ రైల్వే పనులు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టుల్లో మరో ముఖ్యమైన గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో కొత్త బైపాస్ రైల్వే లైన్ నిర్మాణానికి ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. గుంతకల్లు రైల్వే స్టేషన్ దగ్గర మల్లప్పగేట్ నుంచి గుంతకల్లు పడమర రైల్వే స్టేషన్ వరకు 10 కిలోమీటర్ల పొడవైన మార్గం ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ కోసం రూ.296 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

గుంతకల్లు రైల్వే స్టేషన్లో గూడ్సు రైళ్లను నిలపడానికి స్థలం లేదు.. అందుకే స్టేషన్‌కు దూరంగా నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదే ఈ బైపాస్ లైన్ అందుబాటులోకి వస్తే ఈ సమస్య తీరుతుందని రైల్వే అధికారులు భావిస్తున్నారు. ఈ రైల్వే లైన్ కోసం 48 ఎకరాల భూమి కావాలి.. ఆ భూమి అంతా కర్నూలు జిల్లాలో ఉండగా.. గుంతకల్లు, చిప్పగిరి మండలాల రైతులు ఈ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారు. చిప్పగిరి మండలం రైతులు తాము ఎక్కువగా నష్టపోతున్నామంటున్నారు.. భూసేకరణపై రైతులు ఆందోళన చెందుతున్నారు. గత నెల 16న చిప్పగిరి రైతులతో తహసీల్దారు మాట్లాడారు.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న రైల్వే లైనుకు పక్కనే ఇంకో లైను వేస్తే సమస్య కొంతవరకు తగ్గుతుందన్నారు. కానీ రైల్వే అధికారులు మాత్రం అంగీకరించలేదు.. ప్రస్తుతం గుంతకల్లు రైల్వేస్టేషన్లో రైళ్లకు గానీ, గూడ్సు రైళ్లకు గానీ ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం బైపాస్ నిర్మించాల్సిందే అంటున్నారు. దీంతో ఈ విషయం తమ పరిధిలో లేదని తహసీల్దారు రైతులకు చెప్పారు. భూసేకరణ చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని రైతులు అంటున్నారు. మరి ఆందోళనలో మధ్యలోనే ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు.. త్వరలోనే ఈ పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన రైతుల సమస్యలను రైల్వే అధికారులు ఎలా డీల్ చేస్తారో చూడాలి.

# వసూళ్లకు పాల్పడుతున్నట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా: అఖిలప్రియ



నంద్యాల,03 మే ( క్రాంతి న్యూస్ ): నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అహోబిలంలో తాను అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు నిరూపిస్తే.. రాజీనామా చేస్తానని తెదేపా స్థానిక ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. వైకాపా నాయకులు, సాక్షి పత్రిక పదే పదే అబద్ధాలు చెప్పటం పరిపాటి అయ్యిందని విమర్శించారు. వైకాపా హయాంలో జరిగిన అక్రమాలను తాము సరిదిద్దే పనిలో ఉన్నామని, అది మింగుడుపడక తమపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

# లక్ష్మణ్ బాబు పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం



ములుగు ,03 మే ( క్రాంతిన్యూస్ ):ములుగు మండలంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు సందర్భంగా శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ గోవింద నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, మల్లంపల్లి మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భుక్య జంపన్న, మాజీ ఎంపిటిసి గొర్రె సమ్మయ్య, జన్నారపు శీను, సత్యనారాయణ రావు, మండల ఉపాధ్యక్షుడు కవ్వంపల్లి బాబు, సీనియర్ నాయకులు వేల్పుల సత్యం, గడ్డమీద భాస్కర్, బుల్లెట్ ఓదెలు, ఆదిరెడ్డి, ముడుతనపల్లి మోహన్, మెరుగు సంతోష్, దూడబోయిన శ్రీనివాస్, నేరెళ్ల శంకర్, రాజేందర్ ముదిరాజ్, వాకుండోత్ రాందాస్, యువరాజ్, శ్రీధరపు సంతోష్, గజ్జి నగేష్, డిస్టిక్ సోషల్ మీడియా నాయకులు నాజర్, కోడపాక మహేందర్, బొమ్మినేని సురేష్ రెడ్డి,అమీర్, కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ వల్లే దేశవ్యాప్త కులగణనకు కేంద్ర నిర్ణయం

## టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు రాజభద్రయ్య



హసన్ పర్తి,03 మే ( క్రాంతి న్యూస్ ):హసన్ పర్తి: కాంగ్రెస్ పార్టీ కృషి వల్లే కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన, జనగణన చేస్తామని నిర్ణయం తీసుకుందని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య అన్నారు. శనివారం హసన్ పర్తి మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో రాజభద్రయ్య పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారత్ జూడో యాత్ర చేసి ఈ దేశంలో 70ఏళ్ల స్వాతంత్ర భారతదేశంలో ఇంకా నిరుపేదలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉండడానికి కారణం తెలుసుకొని దేశంలో కులగణన చేస్తానని మాట ఇచ్చినాడు.ఆ మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కులగణనను చేసి, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.రాహుల్ గాంధీ ఆలోచనతోనే దేశ వ్యాప్తంగా కుల గణన అంశం చర్చకు వస్తుందని, దీని కోసం ఢిల్లీలో ధర్నాలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కేంద్ర ప్రభుత్వానికి, ప్రత్యేకంగా రాహుల్ గాంధీకి రాజభద్రయ్య ధన్యవాదాలు తెలిపారు....

# నీట్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు

## : జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్.



వికారాబాద్ ,03 మే (క్రాంతి న్యూస్ ):ఆదివారం మే 4వ తేదీన జరగనున్న నీట్ పరీక్షకు ఎలాంటి అవాంతరాలు లేకుండా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా పోలీస్ అధికారి కె. నారాయణ రెడ్డి తెలిపారు.వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని మొత్తం 5 పరీక్షా కేంద్రాలను గుర్తించామని, వీటిలో 1193 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. పరీక్ష మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతుందని ఆయన తెలియజేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, పరీక్షా కేంద్రాల వద్ద శాంతి భద్రతల రీత్యా సి ఆర్ పీ సి, సెక్షన్ 144 అమలులో ఉంటుందని తెలిపారు. ఎవ్వరూ పరీక్షా కేంద్రాల సమీపంలో అనవసరంగా గుమిగూడవద్దని, తల్లిదండ్రులు మరియు గార్డియన్లు అభ్యర్థులను డ్రాప్ చేసి వెంటనే ప్రదేశాన్ని విడిచిపెట్టాలని సూచించారు.పరీక్ష కేంద్రాల సమీపంలో ని జిరాక్స్ కేంద్రాలు మూసివేసి వేయాలని ఎస్పీ ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

# మొదటి త్రైమాసికంలో 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలి

**1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీని తొలగించాలి**

**అన్ని ఏరియాల సమీక్ష సమావేశంలో సింగరేణి సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్**




భద్రాద్రి కొత్తగూడెం ,03 మే ( క్రాంతి న్యూస్ ):ఈ ఆర్థిక సంవత్సరంలో ఉత్పత్తికి పూర్తిగా అనుకూలంగా ఉండే మొదటి త్రైమాసిక కాలాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ 160 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని, 1200 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ

ఎన్.బలరామ్ ఏరియాల జనరల్ మేనేజర్ లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన అన్ని ఏరియాల సమీక్ష సమావేశంలో ఉత్పత్తి, బొగ్గు రవాణా తదితర అంశాలపై సమీక్షించారు. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నెలలో సాధించిన బొగ్గు రవాణా 5.66 మిలియన్ టన్నులపై 2.7 శాతం వృద్ధితో ఈ ఏప్రిల్ లో 5.81 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా సాధించామని, అలాగే గత ఏడాది ఏప్రిల్ నెలలో సాధించిన 36.18 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ పై 10.6 శాతం వృద్ధితో ఏప్రిల్ లో 40 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించామని, ఇదే ఒరవడిని కొనసాగిస్తూ లక్ష్యాలు సాధించాలని చైర్మన్ సూచించారు.ఒడిశా రాష్ట్రంలో కొత్తగా ప్రారంభించిన నైనీ బొగ్గు బ్లాకులో పనిచేసేందుకు సూపర్వైజర్ సిబ్బందిని ఎంపిక చేసి నెల రోజుల్లోగా అక్కడికి పంపించాలని ఆదేశించారు. కొత్తగా నియమించబడిన ఉద్యోగులను భూగర్భ గనుల్లో పనిచేసే విధంగా పోస్టింగులు ఇవ్వాలని కోరారు. సింగరేణి సంస్థలో మహిళా ఉద్యోగినిల సంఖ్య పెరిగిన రీత్యా వీరి నిర్వహణలో నడిపించడానికి ఒక ఓపెన్ కాస్ట్ గనిని మరియు ఒక భూగర్భ గనిని ఎంపిక చేయాలని, ముందుగా ఒక పూర్తి షిఫ్టును కేవలం మహిళల చేతనే నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. బొగ్గు రవాణా మరియు నాణ్యతపై కూడా ఆయన సమీక్షించారు. నాణ్యత సరిగా లేనట్లయితే బొగ్గు అమ్మకాలు కుంటుబడతాయని, వినియోగదారులు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. కనుక నాణ్యతపై కిందిస్థాయి నుంచి పైస్థాయి అధికారుల వరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ముఖ్యంగా పూర్తి పనిగంటలు సద్వినియోగం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పీపీ మరియు పర్సనల్) కె.వెంకటేశ్వర్లు, జీఎం (సీపీపీ) ఎ.మనోహర్, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ చంద్ర పరిగెన్, జీఎం మార్కెటింగ్ రాజశేఖర రావు, కార్పొరేట్ జీఎం లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

# బిజెపి పాల్వంచ పట్టణ అధ్యక్షులు గా రాపాక రమేష్



పాల్వంచ,03 మే (క్రాంతి న్యూస్ ): భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణ అధ్యక్షులుగా రాపాక రమేష్ నియమితులయ్యారు. పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా, పోలింగ్ బూత్ అధ్యక్షులు క్రియాశీలక సభ్యుల ఎన్నిక అనంతరం పాల్వంచ పట్టణ అధ్యక్షునిగా రాపాక రమేష్ ను జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి నియమించినట్టు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ అన్ని వర్గాల ప్రజలను బిజెపి పార్టీ వైపు ఆకర్షితులయ్యే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారమే లక్ష్యం గా అహర్నిశలు పనిచేస్తానని పేర్కొన్నారు

నాపై నమ్మకం ఉంచి పట్టణ అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

# హసన్ పర్తి లో కాలం చెల్లిన ఐస్ క్రీమ్ ల విక్రయం




హసన్ పర్తి,03 మే (క్రాంతి న్యూస్ ):హసన్ పర్తి మండల కేంద్రంలో అను మార్కెటింగ్ ఐస్ క్రీమ్ డిస్ట్రిబ్యూటర్స్ పై టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. అందులో కాలం చెల్లిన ఐస్ క్రీమ్ డబ్బాలు వెలుగు చూసాయి. వీటి విలువ సుమారుగా 50వేల రూపాయలు వరకు ఉంటుందని అంచనా. హసన్ పర్తి పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి



హసన్ పర్తి:03 మే (క్రాంతి న్యూస్ ):ఈ రోజు హసన్ పర్తి మండల కేంద్రం లో సిపియం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పుల్ల అశోక్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి గాద ప్రభాకర్ రెడ్డి హాజరైనారు. సమావేశం ప్రారంభంలో పహేల్గాం లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళు ,,ఆటో డ్రైవర్లకు రూ.12,000, గృహలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు రూ.2,500, కొత్త రేషన్ కార్డులు, జీరో కరెంటు బిల్లులు వంటి హామీలు తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదే విధంగా, మండలంలోని గ్రామాల్లో నెలరోజులుగా సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సర్వేలో అనేక ప్రజా సమస్యలు వెలుగులోకి వచ్చినట్టు తెలిపారు. ముఖ్యంగా హసన్ పర్తి టౌన్, నాగారం, మునిపెల్లి, జయగిరి, పెంబర్తి, ఎర్రగట్టుగుట్ట, భీమారం, మల్లారెడ్డి పల్లె గ్రామాల్లో ఉన్న సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, మండల కమిటీ సభ్యులు మంద సుచందర్, వేలు సుమన్,వేలు రజిత, జూకంటి పద్మ, నాంపల్లి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# అరటి పండ్లను తిని తొక్కలను పడేయకండి

హెల్త్ న్యూస్ ,03 మే (క్రాంతి న్యూస్ ): అరటి పండ్లను తినగానే ఎవరైనా సరే తొక్కను పడేస్తుంటారు. అరటి పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే పండ్లుగా ఇవి పేరుగాంచాయి. ఈ పండ్లను తింటే మనం అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే అరటి పండ్లను తిన్న వెంటనే తొక్కను పడేస్తారు కానీ.. ఈ లాభాలు తెలిస్తే ఇకపై అలా చేయరు. అరటి పండు తొక్కను ఉపయోగించి పలు ఇంటి చిట్కాలను పాటిస్తే ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. పలు వ్యాధులను నయం చేసేందుకు కూడా అరటి పండు తొక్కలు పనిచేస్తాయి. అరటి పండు తొక్కను ఉపయోగించి ముఖంపై ఏర్పడే మొటిమలను తగ్గించుకోవచ్చు. అరటి పండు తొక్కలో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి వాపులను తగ్గిస్తాయి. దురద నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. మొటిమలపై అరటి పండు తొక్క లోపలి భాగాన్ని రుద్దుతుండాలి. ఇలా రోజూ చేస్తుంటే మొటిమలను తగ్గించుకోవచ్చు.



**చర్మ సమస్యలకు..**

అరటి పండు తొక్కలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని బిగుతుగా మారుస్తాయి. చర్మానికి కాంతిని తెస్తాయి. చర్మంపై ఉండే నల్లని మచ్చలను తొలగిస్తాయి. హైపర్ పిగ్మెంటేషన్‌ను తగ్గిస్తాయి. చర్మంపై ఆయా చోట్ల అరటి పండు తొక్కను మసాజ్ చేసినట్లు రాస్తుంటే ఫలితం ఉంటుంది. ఆయా సమస్యలను తగ్గించుకోవచ్చు. అరటి పండు తొక్కలో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉంటాయి. అందువల్ల పొడిబారిన చర్మం ఉన్నవారికి మేలు చేస్తాయి. అరటి పండు తొక్కతో మసాజ్ చేస్తుంటే చర్మానికి తేమ లభిస్తుంది. పొడిబారడం తగ్గుతుంది. చర్మం పగలడం తగ్గుతుంది. చర్మం తేమగా మారి సహజసిద్ధమైన నిగారింపును పొందుతుంది.

**శిరోజాలు, దంతాలకు..**

పెరుగు, అరటి పండు తొక్క, కాస్త తేనె వేసి మిక్సీ పట్టి మెత్తని పేస్ట్‌లా తయారు చేయాలి. దీన్ని తలకు రాయాలి. 30 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. ఇలా చేస్తుంటే శిరోజాలు కాంతివంతంగా మారి మెరుస్తాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. అరటి పండు తొక్కలో పొటాషియం, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి దంతాలకు ఎంతో మేలు చేస్తాయి. అరటి పండు తొక్క లోపలి భాగాన్ని దంతాలపై రోజూ రుద్దుతుండాలి. ఇలా చేస్తుంటే దంతాలపై ఉండే పాచి, గార, పసుపుదనం పోతాయి. దంతాలు తెల్లగా మారి మెరుస్తాయి. అలాగే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

**మొక్కలకు ఎరువుగా కూడా..**

కళ్ల కింద నల్లని వలయాలతో ఇబ్బందులు పడుతున్నవారు అరటి పండు తొక్కలో ఉండే నార లాంటి పదార్థాన్ని నల్లని వలయాలపై 20 నిమిషాల పాటు ఉంచాలి. రోజూ ఇలా చేస్తుంటే సమస్య తగ్గుతుంది. పురుగులు కుట్టిన చోట అరటి పండు తొక్కతో మసాజ్ చేయాలి. దీంతో దురద, వాపు తగ్గి నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా అరటి పండు తొక్కతో అనేక లాభాలను పొందవచ్చు. అయితే మీరు ఇంట్లో మొక్కలను పెంచుతుంటే అరటి పండు తొక్క ఆ మొక్కలకు ఎరువుగా కూడా పనిచేస్తుంది. కనుక అరటి పండ్లను ఇకపై తింటే వాటి తొక్కలను అసలు పడేయకండి.

# వాటర్ యాపిల్స్‌ను అంత తేలిగ్గా తీసుకోకండి.

హెల్త్ న్యూస్ ,03 మే (క్రాంతి న్యూస్ ):వాటర్ యాపిల్.. దీన్నే రోజ్ యాపిల్ లేదా వ్యాక్స్ యాపిల్ అని కూడా పిలుస్తారు. ఒకప్పుడు ఇవి కేవలం విదేశాల నుంచి మాత్రమే దిగుమతి అయ్యేవి. కానీ ఇప్పుడు మన దగ్గర కూడా ఈ పండ్లను పండిస్తున్నారు. వాటర్ యాపిల్ పేరుకు తగినట్లుగానే 90 శాతం మేర నీటిని కలిగి ఉంటుంది. ఇవి పండనప్పుడు ఆకుపచ్చగా, బాగా పండినవి పింక్ రంగులో ఉంటాయి. ఈ పండ్లు కాస్త చప్పగా ఉంటాయి. కానీ ఇవి అందించే ఆరోగ్య ప్రయోజనాలు అద్భుతమనే చెప్పాలి. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల శరీరానికి నీరు లభించడమే కాదు, అనేక రకాల విటమిన్లు, మినరల్స్‌ను కూడా పొందవచ్చు. ఈ పండ్లలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలోని వేడి తగ్గిపోతుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

వాటర్ యాపిల్‌లో విటమిన్లు సి, ఎ, ఇ, బి1, బి2, బి3 సమృద్ధిగా ఉంటాయి. అలాగే పొటాషియం, క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్ కూడా అధికంగా లభిస్తాయి. వాటర్ యాపిల్స్‌లో ఉండే విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌లా పనిచేస్తుంది. ఇది తెల్ల రక్త కణాలు పెరిగేలా చేస్తుంది. దీంతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలను తగ్గిస్తుంది. వాటర్ యాపిల్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను పెంచుతుంది. ప్రీ బయోటిక్ ఆహారంగా ఈ పండ్లు పనిచేస్తాయి. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చూస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థలో ఆహారం కూడా సులభంగా కదులుతుంది. అలాగే మలబద్ధకం నుంచి ఉపశమనం లభిస్తుంది.

**షుగర్ లెవల్స్ తగ్గేందుకు..**

డయాబెటిస్ ఉన్నవారికి వాటర్ యాపిల్స్ ఎంతో మేలు చేస్తాయి. వీటి గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అంత త్వరగా పెరగవు. ఈ పండ్లలో ఉండే ఫైబర్



షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. అందువల్ల డయాబెటిస్ ఉన్నవారు తరచూ వాటర్ యాపిల్స్‌ను తింటే ఫలితం ఉంటుంది. అలాగే వాటర్ యాపిల్స్‌లో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. కొవ్వు ఉండదు. సోడియం కూడా ఉండదు. ఫైబర్, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. బీపీని నియంత్రణలో ఉంచుతాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. ముఖ్యంగా రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. హార్ట్ ఎటాక్‌లు రాకుండా నివారించవచ్చు. వాటర్ యాపిల్స్‌లో ఉండే నియాసిన్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించేందుకు పనిచేస్తుంది. అందువల్ల ఈ పండ్లను తింటే గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**క్యాన్సర్ రాకుండా..**

వాటర్ యాపిల్స్ లో అధికంగా ఉండే విటమిన్లు సి, ఎ, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. ఇవి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. వాటర్ యాపిల్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి చర్మానికి సూర్య కిరణాల వల్ల జరిగే నష్టాన్ని నివారిస్తాయి. కాలుష్య కారకాలు, ఫ్రీ ర్యాడికల్స్ వల్ల చర్మానికి కలిగే హాని తగ్గుతుంది. వాటర్ యాపిల్స్‌ను తినడం వల్ల ప్రారంభ దశలో ఉండే క్యాన్సర్‌ను సులభంగా తగ్గించవచ్చని పరిశోధకులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇలా వాటర్ యాపిల్స్‌ను తరచూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# వడదెబ్బ తగిలిన వెంటనే ఏం చేయాలి?

హెల్త్ న్యూస్ ,03 మే (క్రాంతి న్యూస్ ): తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మామూలుగా లేవు. ఆ ఎర్రటి ఎండలో గంట తిరిగినా చాలు వడదెబ్బ కొట్టేలా ఉంది. కనుక ఎండల్లో తిరగడం వీలైనంతగా తగ్గిస్తే మంచిది. లేదా వడదెబ్బ తగలకుండా చూసుకోవడం మరీ ఉత్తమం. ఎండాకాలంలో ఏది పడితే అది తినకుండా... నీటి శాతం ఎక్కువగా ఉన్నా పదార్థాలు తినాలి. ముఖ్యంగా పుచ్చకాయ... ఎండల్లో తిరిగే వాళ్లు

రోజుకో పుచ్చకాయ తినేసినా వెళ్లడం మంచిది. శరీరంలో నీటి తాగుతూ ఉండాలి. రోజుకు మంచిదే. స్ట్రాబెర్రీ జ్యూస్ కూడా తాగితే మంచిదే... అన్ని చోట్ల ఈ పండు దొరకదు కాబట్టి పుచ్చకాయ బెటర్.



ఎండల్లో బయటికి వెళ్లేప్పుడు పొట్టినిండా బిర్యానీలాంటి ఆయిల్ ఫుడ్ తిని వెళ్లకండి. తేలికపాటి ఆహారం సమతుల్యత కాపాడు కోవడం చాలా అవసరం తిని, మజ్జిగ, పళ్ల రసాలు తాగి ముఖ్యం. ప్రతి అరగంటకు నీళ్లు

అయిదారు లీటర్లు తాగేయాలి. ఓఆర్ఎస్ ద్రావణం, కొబ్బరినీళ్లు, గ్లూకోజ్ కూడా రోజులో రెండు మూడు సార్లు తీసుకుంటే మరీ మంచిది. పిల్లలు, వృద్ధులలో వేడిని తట్టుకునే సామర్థ్యం తక్కువగా ఉంటుంది. కనుక వేసవిలో వీరికి ప్రత్యేక జాగ్రత్తలు

ఎవరైనా వడదెబ్బకు గురైన వారిని వెంటనే నీడలో పడుకోబెట్టి... దుస్తులు వదులు చేయాలి. రక్తనాళాలు కుంచించుకుపోకుండా కాపాడవచ్చు. అందుబాటులో ఐస్ ముక్కలు ఉంటే వెంటే మెడపై, గజ్జల్లో పెట్టాలి. తలపై చల్లని నీటితో తడిపిన వస్త్రాన్ని పెట్టాలి. ఎలక్ట్రాల్ పౌడర్ కలిపిన నీటిని కొంచెంకొంచెంగా తాగించాలి. ఇవన్నీ ఒక పక్క చేస్తూనే వాహనంలో ఆసుపత్రికి తీసుకెళ్లాలి.

# క్రీడలు



## సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ చేరాలంటే..?



స్పోర్ట్స్ న్యూస్ ,03 మే (క్రాంతి న్యూస్ ):భారీ అంచనాలతో ఐపీఎల్-2025 బరిలో దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు తుస్సుమనిపించింది. ఈసారి 300 స్కోరు పక్కా అనుకుంటే.. నామమాత్రపు లక్ష్యాలనూ ఛేదించలేక చతికిలపడింది. ఆరంభ మ్యాచ్‌లో రాజస్తాన్ రాయల్స్ (రైజర్స్- 286)పై దంచికొట్టడం మినహా ఈసారి రైజర్స్ బ్యాటింగ్‌లో చెప్పుకోదగ్గ మెరుపులేవీ కనబడలేదు.

తాజాగా గుజరాత్ టైటాన్స్ తో మ్యాచ్‌లోనూ సన్‌రైజర్స్ పూర్తిగా విఫలమైంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో శుక్రవారం జరిగిన ఈ మ్యాచ్‌లో కమిన్స్ బృందం టాస్ గెలిచి తొలుత బౌలింగ్ చేసింది.

ఆకాశమే హద్దుగా చెలరేగి..

ఈ క్రమంలో టైటాన్స్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగి.. రైజర్స్ బౌలర్లను ఓ ఆటాడుకున్నారు. ఓపెనర్లు సాయి సుదర్శన్ (23 బంతుల్లో 48), కెప్టెన్ శుబ్‌మన్ గిల్ (38 బంతుల్లో 76).. వన్‌డౌన్ బ్యాటర్ జోస్ బట్లర్ (37 బంతుల్లో 64) ధనాధన్ దంచికొట్టారు. ఈ ముగ్గురి అద్భుత ఇన్నింగ్స్ నేపథ్యంలో టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 224 పరుగులు సాధించింది.

సన్‌రైజర్స్ బౌలర్లలో మహ్మద్ షమీ, హర్షల్ పటేల్ దారుణంగా విఫలమయ్యారు. వీరిద్దరి బౌలింగ్ (షమీ 48, పటేల్ 41)లో టైటాన్స్ 89 పరుగులు పిండుకుంది. మిగతావాళ్లలో కెప్టెన్ కమిన్స్, జీషన్ అన్సారీ ఒక్కో వికెట్ తీయగా.. జయదేవ్ ఉనాద్కట్ మూడు వికెట్ల (3/35)తో రాణించాడు.

అభిషేక్ శర్మ ఒక్కడే

ఇక లక్ష్య ఛేదనలో సన్‌రైజర్స్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ (16 బంతుల్లో 20) మరోసారి విఫలమయ్యాడు. అతడి స్థానంలో వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన ఇషాన్ కిషన్ (17 బంతుల్లో 13) జిడ్డు ఇన్నింగ్స్ ఆడాడు. ఈ క్రమంలో ఇన్నింగ్స్ చక్కదిద్దుకునే బాధ్యత తీసుకున్న ఓపెనర్ అభిషేక్ శర్మ 41 బంతుల్లో 74 పరుగులతో ఆకట్టుకున్నాడు.

అయితే, మిగతా వాళ్ల నుంచి అతడికి పెద్దగా సహకారం అందలేదు. హెన్రిచ్ క్లాసెన్ (18 బంతుల్లో 23), నితీశ్ కుమార్ రెడ్డి (10 బంతుల్లో 21 నాటౌట్) మాత్రమే చెప్పుకోదగ్గ స్కోరు చేశారు. ఈ క్రమంలో 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయిన సన్‌రైజర్స్ 186 పరుగుల వద్ద నిలిచి.. 38 పరుగుల తేడాతో పరాజయం పాలైంది.

ప్లే ఆఫ్స్ అవకాశాలు దాదాపుగా ముగిసినట్లే.. కానీ

ఇక ఇప్పటికి ఈ సీజన్‌లో పది మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న సన్‌రైజర్స్‌కు ఇది ఏడో ఓటమి. తద్వారా మూడు విజయాలతో కేవలం ఆరు పాయింట్లతో పట్టికలో తొమ్మిదో స్థానంలో కొనసాగుతోంది. దీంతో సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ అవకాశాలు దాదాపుగా ముగిసిపోయాయి.

అయితే, ఇంకా దింపుడు కళ్లెం ఆశలు మాత్రం మిగిలి ఉన్నాయి. ఇప్పటికీ సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ చేరాలంటే.. మిగిలిన నాలుగు మ్యాచ్‌లలోనూ భారీ తేడాలతో విజయాలు సాధించాలి. అదే విధంగా ఇతర జట్ల ఫలితాలు కూడా తమకు అనుకూలంగా వస్తేనే ఇది జరుగుతుంది.

ఇతర జట్ల పరిస్థితి ఇలా

ప్రస్తుతం ముంబై ఇండియన్స్ (11 మ్యాచ్‌లు, ఏడు విజయాలు, 14 పాయింట్లు) అగ్రస్థానంలో ఉంది. గుజరాత్ టైటాన్స్ (10 మ్యాచ్‌లు, ఏడు విజయాలు, 14 పాయింట్లు), ఆర్సీబీ (10 మ్యాచ్‌లు, ఏడు విజయాలు, 14 పాయింట్లు), పంజాబ్ కింగ్స్ (10 మ్యాచ్‌లు, 6 విజయాలు, 13 పాయింట్లు), ఢిల్లీ క్యాపిటల్స్ (10 మ్యాచ్‌లు, ఐదు విజయాలు, 10 పాయింట్లు) టాప్-5లో ఉన్నాయి.

ఇక లక్నో సూపర్ జెయింట్స్ (10 మ్యాచ్‌లు, 5 విజయాలు 10 పాయింట్లు), కోల్‌కతా నైట్ రైడర్స్ (10 మ్యాచ్‌లు, 4 విజయాలు,9 పాయింట్లు)లతో ఆరు, ఏడు స్థానాల్లో కొనసాగుతున్నాయి.

రాజస్తాన్ రాయల్స్ (11 మ్యాచ్‌లు, మూడు విజయాలు, ఆరు పాయింట్లు)లతో ఎనిమిదో స్థానంలో ఉండగా.. సన్‌రైజర్స్ (10 మ్యాచ్‌లు, మూడు విజయాలు, ఆరు పాయింట్లు)లతో రన్‌రేటు పరంగా వెనుకబడి తొమ్మిదో స్థానంలో ఉంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్(10 మ్యాచ్‌లు, రెండు విజయాలు, నాలుగు పాయింట్లు)ఆఖర్లో పదో స్థానంలో ఉంది.

ఢిల్లీ, కేకేఆర్, ఆర్సీబీ, లక్నోలపై గెలిచి రాజస్తాన్, చెన్నైలను మినహాయిస్తే సాంకేతికంగా మిగిలిన ఎనిమిది జట్లకు ప్లే ఆఫ్స్ అవకాశాలు ఉన్నాయి. ఇక సన్‌రైజర్స్ గనుక మిగిలిన అన్ని మ్యాచ్‌లు తప్పక భారీ తేడాతో గెలవాలి. ఢిల్లీ, కేకేఆర్, ఆర్సీబీ, లక్నోలపై ఘన విజయం సాధిస్తే.. పద్నాలుగు పాయింట్లతో పాటు నెట్ రన్‌రేటు (ప్రస్తుతం- -1.192) కూడా మెరుగుపడుతుంది.

అదే విధంగా.. టాప్‌లో ఉన్న ముంబై ఇండియన్స్, గుజరాత్, ఆర్సీబీ తమ మిగిలిన మ్యాచ్‌లలో మెజారిటీ శాతం ఓడిపోవాలి. ఇక పంజాబ్ కింగ్స్, ఢిల్లీ కూడా రేసులో ఉన్నాయి. ఈ రెండు జట్లు కూడా తదుపరి మ్యాచ్‌లో ఎక్కువగా ఓడిపోవాలి.

ఇంతా జరిగినా సన్‌రైజర్స్ ప్లే ఆఫ్స్ చేరాలంటే ఇంకేదో అద్భుతం జరగాలి. అయితే, తదుపరి ఢిల్లీ (మే 5)తో మ్యాచ్‌లో కమిన్స్ బృందం ఓడిందా.. ఇక అంతే సంగతులు! టోర్నీ నుంచి అవుట్.. సోషల్ మీడియా మీమర్ల భాషల్లో చెప్పాలంటే చెన్నై, రాజస్తాన్‌లతో పాటు అసోం రైలుకు టికెట్ కన్‌ఫామ్ చేసుకున్నట్లే!!

## క్రికెట్‌లో ట్రాన్స్‌జెండర్లపై నిషేధం.. ఈసీబీ కీలక నిర్ణయం




స్పోర్ట్స్ న్యూస్ ,03 మే (క్రాంతి న్యూస్ ): ట్రాన్స్‌జెండర్ క్రికెటర్లకు ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) షాకిచ్చింది. ఇక నుంచి వారు మహిళల, బాలికల క్రికెట్ ఆడకుండా వారిపై నిషేధం విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. ఇటీవల అక్కడి సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల నేపథ్యంలో ఈసీబీ చర్యలకు ఉపక్రమించింది. 'పుట్టుకతో ఆడవారిగా జన్మించినవాళ్లు మాత్రమే మహిళల, బాలికల క్రికెట్ ఆడటానికి అర్హులు. లింగమార్పిడి చేయించుకున్నవారు ఓపెన్, మిక్స్‌డ్ క్రికెట్‌లో పాల్గొనవచ్చు' అని ఈసీబీ తెలిపింది. రెండ్రోజుల క్రితమే ఇంగ్లండ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ కూడా ఇదే నిర్ణయాన్ని తీసుకుంది.

## ఏషియన్ జిమ్నాస్టిక్స్ టోర్నీకి నిష్క



స్పోర్ట్స్ న్యూస్ ,03 మే (క్రాంతి న్యూస్ ): పుణె వేదికగా జరుగుతున్న జాతీయ జూనియర్, సీనియర్ ఆర్టిస్టిక్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ యువ జిమ్నాస్ట్ నిష్క అగర్వాల్ సత్తాచాటింది. శుక్రవారం జరిగిన మహిళల ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ విభాగంలో నిష్క 43.750 స్కోరుతో రెండో స్థానంలో నిలిచింది. ఇదే విభాగంలో సమంత(రైల్వేస్ స్పోర్ట్స్ ప్రమోషన్ బోర్డ్, 43.900), స్నేహ తరియాల్(ఢిల్లీ, 43.750) వరుసగా ఒకటి, మూడు స్థానాలు దక్కించుకున్నారు. జాతీయ టోర్నీలో రాణించడం ద్వారా కొరియా వేదికగా జూన్ 12 నుంచి మొదలయ్యే ఏషియన్ చాంపియన్‌షిప్ టోర్నీకి నిష్క ఎంపికైంది.

## అదొక హెల్మెట్‌లాంటిది.. సరిగ్గా వాడుకోండి: రవిశాస్త్రి

స్పోర్ట్స్ న్యూస్ ,03 మే (క్రాంతి న్యూస్ ):క్రీడల్లో టెక్నాలజీ కారణంగా ఎన్నో మార్పులు వచ్చాయని టీమిండియా మాజీ క్రికెటర్, మాజీ కోచ్ రవిశాస్త్రి అన్నాడు. వాటిని సమర్థంగా వాడుకోవడం ఆటగాళ్ల చేతుల్లో ఉందని అభిప్రాయ పడ్డాడు. తాను ఆడిన రోజులతో పోలిస్తే ఇప్పుడు అత్యంత అధునాతన సాంకేతికత అందుబాటులో ఉందని.. ఇది ఆటగాళ్ల పనిని మరింత సులువు చేసిందని అతడు తెలిపాడు.




కిట్ బ్యాగ్‌లో బ్యాట్, ప్యాడ్‌లు ఉన్నట్లే నగరంలో జరుగుతున్న వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్ (వేవ్స్)లో భాగంగా 'ఇంటర్‌సెక్షన్ ఆఫ్ స్పోర్ట్స్, టెక్నాలజీ ఆంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ మీడియా' అనే అంశంపై కామెంటేటర్ రవిశాస్త్రి మాట్లాడాడు. గత 40-45 ఏళ్లలో ఆటలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఈ పురోగతిని నేను దగ్గరి నుంచి చూశాను. కిట్ బ్యాగ్‌లో బ్యాట్, ప్యాడ్‌లు ఉన్నట్లే మీడియా, టెక్నాలజీ కూడా కిట్ బ్యాగ్‌లో భాగంగా మారింది.

అదొక హెల్మెట్‌లాంటిది.. సరిగ్గా వాడుకోండి

సరిగ్గా చెప్పాలంటే అది ఒక హెల్మెట్‌లాంటిది. దానిని సరైన రీతిలో అందిపుచ్చుకొని సమర్థంగా వాడుకోవాలి. మా రోజుల్లో రేడియో, దూరదర్శన్ మాత్రమే ఉండేవి. ఇప్పుడు అందరికీ చేరువయ్యేందుకు ఎన్నో వేదికలు ఉన్నాయి. భారత జట్టు ఎక్కడ ఆట ఆడినా కోట్లాది మంది అభిమానులు చూస్తున్నారు. ఏఐ టెక్నాలజీ కూడా మీ కోసం, మీ టీమ్ కోసం ఎంతో ఉపయోగపడుతుంది.

సాంకేతికత ఆటను చాలా అద్భుతంగా మార్చింది. ఇప్పుడు ప్లేయర్ వెనక్కి వెళ్లి 100 సార్లు రీప్లేలు చూసుకునే అవకాశం ఉంది. మీ బలాలు, బలహీనతలే కాదు, ప్రత్యర్థుల గురించి తెలుసుకునేందుకు ఇది కీలకంగా మారిపోయింది' అని రవిశాస్త్రి వ్యాఖ్యానించాడు.

# వివాదంపై క్లారిటీ ఇచ్చిన విజయ్ దేవరకొండ..




ఇటీవల జరిగిన 'రెట్రో' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగిన సంగతి తెలిసిందే. తన వ్యాఖ్యలపై విజయ్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఎవరినీ బాధపెట్టడం తన ఉద్దేశం కాదన్నారు.

"నేను 'రెట్రో' ఈవెంట్‌లో చేసిన వ్యాఖ్యలు కొందరి మనోభావాలను దెబ్బతీసినట్లు నా దృష్టికి వచ్చింది. వీటిపై క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నాను. ఏ వర్గాన్నీ, ఏ తెగనూ బాధపెట్టడం నా ఉద్దేశం కాదు. వారిని నేను ఎంతో గౌరవిస్తాను. భారత దేశంలోని ప్రజలంతా ఒక్కటేనని భావిస్తాను. మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగాలి. ఐక్యంగా నిలబడాలి. నేను ఏ సమూహంపై ఉద్దేశపూర్వకంగా ఎప్పుడూ వివక్ష చూపలేదు. వారందరూ నా కుటుంబ సభ్యులు, నా సోదరులే అని అనుకుంటాను. నేను చేసిన వ్యాఖ్యల వల్ల ఎవరైనా బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నాను. శాంతి గురించి మాట్లాడడమే నా ఏకైక లక్ష్యం"

"చారిత్రక, నిఘంటు దృష్టికోణంలోనే నేను ఆ పదాన్ని ఉపయోగించాను. వందల ఏళ్ల కిందట సమాజం, ప్రజలు గుంపులుగా వ్యవస్థీకృతమై ఉండేవాళ్లని నా ఉద్దేశం. అలాంటి సమయంలో రెండు వర్గాల మధ్య తరచూ ఘర్షణలు చోటు చేసుకునేవి. అంతేకానీ, ఇప్పుడున్న షెడ్యూల్ ట్రైబ్‌ని ఉద్దేశించి నేను వ్యాఖ్యలు చేయలేదు. బ్రిటీష్ వారు భారత దేశాన్ని పాలించడం మొదలు పెట్టిన తర్వాత ఇలా వర్గీకరణ అనేది జరిగింది. అలా జరిగి కనీసం 100 సంవత్సరాలు కూడా పూర్తి కాలేదు" అని వివరణ ఇచ్చారు.

విజయ్ దేవరకొండ ఆ ఈవెంట్‌లో మాట్లాడుతూ.. గిరిజనులను అవమానించేలా వ్యాఖ్యలు చేశారంటూ తెలంగాణ ట్రైబల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, న్యాయవాది కిషన్‌రాజ్ చౌహాన్, ప్రతినిధులు పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

## రాజకీయాల్లోకి రావాలనే ఆశ లేదు



ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజకీయాల్లోకి రావచ్చని, ఈ విషయంలో నటీనటులకు ఎలాంటి ఆంక్షలు లేవని సినీ నటుడు అజిత్ వ్యాఖ్యానించారు. రాజకీయాల్లోకి రావాలనే ఆశ తనకు లేదని, అదే సమయంలో తన మిత్రుడు విజయ్ రాజకీయ ప్రవేశం చేయడం అత్యంత సాహసోపేతమైన చర్య ఆయన ప్రశంసించారు. సినీ రంగంలో ప్రవేశించి 33 యేళ్లు పూర్తయిన సందర్భంగా మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లో ప్రవేశించే సినీ కళాకారులకు తాను శుభాకాంక్షలు చెబుతానని, అంతేకాని తనకు రాజకీయాల్లో రావాలనే ఉద్దేశం మాత్రం లేదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో మార్పు తీసుకు రాగలమనే నమ్మకంతో రాజకీయ ప్రవేశం చేసే వారంతా విజయం సాధించాలనే కోరుకుంటానని చెప్పారు.

140 కోట్ల జనాభా కలిగిన భారతదేశం విభిన్న మతాలు, విభిన్నజాతులవారు, విభిన్నభాషలకు చెందిన వారంతా సామరస్యంగా జీవిస్తున్నారని, వీరందరినీ ఏకతాటిపై నడిపించడం రాజకీయ నేతలకే సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రపతి భవన్‌లో పాటించాల్సిన నియమాలు, అక్కడి భద్రతా ఏర్పాట్లు చూసి తాను ఆశ్చర్యపోయానని, నాయకులంతా తమ జీవనయానాన్ని ఎలా సాగిస్తున్నారో అప్పుడే తనకు అవగతమైందన్నారు. ఆ నాయకులను చూసి తాను అసూయపడలేదని, ఓ దేశాన్ని, లేదా ఓ రాష్ట్రాన్ని భుజాలపై మోయటం కష్టసాధ్యమని తెలుసుకున్నానన్నారు. అందుకనే తాను నటుడు విజయ్ రాజకీయ ప్రవేశం చేయడం సాహసోపేతమైన నిర్ణయమని చెబుతున్నానని పేర్కొన్నారు



## 'స్పిరిట్'లో ప్రభాస్ జోడీగా?


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కనున్న చిత్రం 'స్పిరిట్' సందీప్ రెడ్డి వంగా దర్శకుడు. ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా అని ప్రేక్షకులు డార్లింగ్ ఫ్యాన్ ఎంతో ఆతురతగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి కొత్త అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొణె ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించబోతునట్లు వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. 'కల్కి' చిత్రంలో ప్రభాస్, దీపికా జంటగా నటించారు. ఈ సినిమా కోసం మరోసారి జోడీ కట్టనున్నట్లు అటు బాలీవుడ్‌లోనూ, ఇటు టాలీవుడ్‌లోనూ టాక్ నడుస్తోంది. ఈ చిత్రం గతేడాది చివర్లో షూటింగ్ ప్రారంభం కావాల్సి ఉంది. అయితే ప్రభాస్ ఇతర చిత్రాలతో బిజీగా ఉండటం వల్ల వాయిదా పడింది.

తాజా సమాచారం ప్రకారం ఈ ఏడాది అక్టోబర్ నుంచి షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలున్నాయని తెలిసింది. గత సంవత్సరం సెప్టెంబరు 8న దీపికా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అదే సమయంలో 'స్పిరిట్' షూటింగ్ ప్రారంభం అవుతుందనుకున్నారు. ఆ సినిమాలో నటించమని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ చేసిన ఆఫర్‌ను దీపిక తిరస్కరించారని టాక్ నడిచింది. అయితే షూటింగ్ ఆలస్యం కావడంతో మళ్లీ ఆ సినిమాను చేయాలని ఈ బ్యూటీ నిర్ణయం తీసుకుందని కొత్తగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో 'స్పిరిట్'లో నటించడానికి ఆమె ఓకే చెప్పినట్లు ఫిల్మ్‌నగర్. 2027 ఫస్టాఫ్‌లో ఈ సినిమా రిలీజ్ అయ్యే అవకాశాలున్నాయి. ఇదే విషయాన్ని నిర్మాత భూషణ్‌కుమార్ వెల్లడించారు.



## ముచ్చటగా మూడోసారి?

కథానాయకుడు చిరంజీవి తన కొత్త చిత్రం కోసం రంగంలోకి దిగేందుకు సమాయత్తమవుతున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే లాంఛనంగా ప్రారంభమైన ఈ చిత్రం ఇప్పుడు రెగ్యులర్ చిత్రీకరణకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే మిగిలిన ప్రధాన తారాగణాన్ని ఖరారు చేసే పనిలో పడింది చిత్రబృందం. ఇందులో చిరుకు జోడీగా ఇద్దరు కథానాయికలు కనిపించనున్నట్లు ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, అందులో ఓ నాయిక పాత్ర కోసం నటి నయనతారను రంగంలోకి దించేందుకు చిత్ర వర్గాలు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై నయన్‌తో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఇది చిరు – నయన్‌ల కాంబోలో హ్యాట్రిక్ సినిమా కానుంది. వీళ్లిద్దరూ గతంలో 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' సినిమాల్లో కలిసి సందడి చేశారు. ఇక ఈ చిత్రంలో మరో పాత్ర కోసం ఓ యువ నాయికను ఖరారు చేయనున్నారు. వినోదం, యాక్షన్, కుటుంబ అంశాలతో అల్లుకున్న కథతో రూపొందనున్న చిత్రమిది. చిరంజీవి దీంట్లో శివ శంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో కనిపించనున్నారు. హీరో వెంకటేశ్ ఓ ప్రత్యేక పాత్రలో సందడి చేయనున్నారు. దీనికి భీమ్స్ సిసిరోలియో సంగీతమందిస్తున్నారు.



## కెమెరా వెనక వాళ్ల అసలు బుద్ధి ఏంటో చూపిస్తారు

నిర్మొహమాటంగా, నిర్భయంగా మాట్లాడే అతి తక్కువ మంది నటీమణుల్లో మాళవికా మోహన్ ఒకరని చెప్పవచ్చు. మనిషే కాదు ఈమె నటనా చాలా బోల్డ్‌గా ఉంటుంది. రజనీకాంత్ కథానాయకుడిగా నటించిన పేట చిత్రం ద్వారా కోలీవుడ్‌కు పరిచయమైన మలయాళీ భామ ఈమె. ఈ తరువాత విజయ్‌కు జతగా మాస్టర్, ధనుష్‌కు జంటగా మారన్ తదితర చిత్రాల్లో నాయకిగా నటించి గుర్తింపు పొందారు. ఇటీవల విక్రమ్ హీరోగా పా.రంజిత్ తెరకెక్కించిన తంగలాన్ చిత్రంలో ప్రతినాయకి ఛాయలున్న విభిన్న పాత్రలో నటించి, ప్రశంసలు అందుకున్నారు.

ఇటీవల ఒక సమావేశంలో మాళవికా మోహన్ నటులపై ఆమె విరుచుకుపడ్డారు. ఆమె మాట్లాడుతూ సినిమాలో కొందరు నటులు మహిళలను గౌరవిస్తున్న ముసుగులో మంచి పేరు పొందుతున్నారన్నారు. తాను గత ఐదేళ్లుగా అలాంటి ముసుగు నటులను చాలా మందిని చూశానని ఆమె పేర్కొన్నారు. ఎలాంటి సమయాల్లో మహిళలపై మంచిగా మాట్లాడాలన్నది వారికి బాగా తెలుసన్నారు. అయితే కెమెరా వెనక వారు ఎలా మారుతున్నారన్నది తాను ప్రత్యక్షంగా చూశానన్నారు. సినిమా రంగంలో ఆడ, మగ అన్న తారతమ్యం ఇంకా వేళ్లూనుకునే ఉందని, దీనికి అంతం ఎప్పుడన్నది తనకు తెలియడం లేదని నటి మాళవికా మోహన్ పేర్కొన్నారు.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com